ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH

Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126

Largest Circulated Telugu Daily Published From Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1971 ఏప్రిల్ 1 నుంచి

క్యాబినెట్	249 సెం. మీ. వరకు సెం. మీ.	రు. 4-00
కంట్రాక్టు	250 సెం. మీ. 12 నెలలకు	3-00
కంటెనీ, కెండరు, కోరు నోటీసులు		5-00
కంటెనీ అధ్యక్షోపన్యాసాలు సెం. మీ.		రు. 4-00
ప్యానల్స్: క్యాబినెట్		రు. 30/-
కంట్రాక్టు 120 ప్యానల్స్-12 నెలలకు		రు. 25/-

(పరిశ్రమ 10% అదనం)
వివరాలకు:- అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్

ఆంధ్రభూమి చందాలు

	భారతి ఏజంట్ ద్వారా	పోస్టు ద్వారా	సొంతం ద్వారా
ఒక నెలకు	6-00	6-66	6-40
మూడు నెలలకు	14-28	16-90	19-00
అర సంవత్సరానికి	29-76	33-76	38-00
సంవత్సరానికి	59-52	67-00	76-50

వివరాలకు:- సర్క్యులేషన్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం. ప్ర.)

సంపుటి: 13 సంచిక 71 • సికిందరాబాద్ 14—12—1972 గురువారం • 6 పేజీలు : 16 పైసలు
(Inclusive of Excise Duty)

కేంద్రబిల్లులో చేర్చడానికై 14 అంశాలు సూచిస్తూ ప్రాంతీయ సంఘ తీర్మానం

ముల్కీ నిబంధనలు వెనుకటి నుండి వర్తించాలని సిఫారసు

సమస్యపట్ల శ్రద్ధ వహించినందుకు ప్రధానికి కృతజ్ఞత: పథకంలోనికి కొన్ని సూత్రాలపరిధి పెంచాలని అభ్యర్థన

హైదరాబాద్, డిసెంబర్ 13 (పి. టి. ఐ)

ముల్కీ నిబంధనలపై ప్రధాని ప్రతిపాదించిన పంచసూత్ర పథకం అమలులై రూపొందించే శాసనంలోనూ, జారీచేసే ప్రభుత్వ ఉత్తరువులలోనూ చేర్చాలని కోరుతూ తెలంగాణా ప్రాంతీయ సంఘం నేడు పద్నాలుగు అంశాలను సూచించినది.

రెండురోజులపాటు చర్చించిన తరువాత ఆమోదించిన తీర్మానంలో ఈ అంశాలను సూచించినట్టు అధ్యక్షులు శ్రీ కె. రాజమల్లు పత్రికా విలేకరులకు చెప్పారు.

ముల్కీ సమస్య పరిష్కారానికై కృషి చేసి, పంచసూత్ర పథకాన్ని రూపొందించినందుకు ప్రధాని ఇందిరాగాంధీకి ప్రాంతీయ సంఘం కృతజ్ఞత తెలియజేసినది.

గతంలో జేరిన వాగ్దానాలు, ఇచ్చిన హామీలనుబట్టి తెలంగాణా ప్రజలు న్యాయంగా పెట్టుకున్న ఆశలను తీర్చగల విధంగా పంచసూత్ర పథకాన్ని కొన్ని అంశాలకు సంబంధించి స్పష్టీకరించి పథకం పరిధిని విస్తృతం చేయడం అవసరమని ఈ రెండు రోజుల చర్చల అనంతరం ప్రాంతీయ సంఘం నిర్ణయించినదని శ్రీ రాజమల్లు చెప్పారు.

ప్రాంతీయ సంఘం సూచించిన పద్నాలుగు అంశాలేవో వెల్లడించడానికి శ్రీ రాజమల్లు నిరాకరించారు.

పంచసూత్ర పథకంలో చేర్చాల్సిన మూడు గెజెటెడ్ ఉద్యోగాలు, తహసీల్దార్లు, సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, జూనియర్ ఇంజనీర్లతోబాటు తెలంగాణా ప్రాంతీయుల నియామకానికై ప్రత్యేకించవలసినదిగా మరి పదమూడు గెజెటెడ్ ఉద్యోగాలను ప్రాంతీయ సంఘం సూచించింది.

నాన్‌గెజెటెడ్‌లోని గెజెటెడ్ ఉద్యోగాలు సబార్డినేట్ ఉద్యోగాలు, వివిధ శాఖాధిపతుల ఉద్యోగాలు, హైకోర్టులోని ఉద్యోగాలు ఉమ్మడి కార్యాలయాలలోని ఉద్యోగాలను తెలంగాణా విషయంలో సమ్మతించిన వాటా మేరకు ముల్కీ నిబంధనలను వర్తింపజేయాలని కూడా ప్రాంతీయ సంఘం సూచించినది.

పంచసూత్ర పథకంలోని తొలి సూత్రంలో చేర్కొన్న ఉమ్మడి సంస్థలు అనే మాటకు వివరణగానీ నిర్వచనంగానీ ఇవ్వలేదు కాబట్టి భూపరిమితి తెలంగాణా మిగులు నిధులను తెప్పించుకట్టడానికై ఉమ్మడి సంస్థలుగా నిర్ధారణ చేసిన సంస్థలతో బాటు చేర్చడానికై మరి పద మూడు సంస్థలను ప్రాంతీయ సంఘం సూచించినట్టు తెలిసినది. ఈ ఉమ్మడి సంస్థలన్నిటిలో తెలంగాణా వాటాకు పట్టే ఉద్యోగాలకు ముల్కీ నిబంధనలను వర్తింపజేయాలని కోరినట్టు కూడా తెలిసినది.

అభివృద్ధి విషయంలోనూ, ఉద్యోగాల విషయంలోనూ ఇతర ప్రాంతాలకూ తెలంగాణాకూ మధ్యగల అంతరాన్ని తొలగించి వీలయినంత త్వరగా నిర్మూలించడం ఎంతయినా అవసరమన్న అంశాన్ని లేపదీస్తూ ఈ లక్ష్య సాధనకై తెలంగాణాలో రక్షణలు సమకూర్చుట కాబట్టి ఈ రక్షణలకు కాలపరిమితి నిర్ణయిస్తున్నప్పుడు ఈ లక్ష్య సాధనకై సాగించే కృషి ఫలితాలను దృష్టిలో పెట్టుకొని వ్యవహరించాలని ప్రాంతీయ సంఘం అభిప్రాయపడినది.

తెలంగాణా రక్షణలు నిగరానికి 1977 వరకు మిగతా తెలంగాణా జిల్లాలకు 1980

(మిగతా 2వ పేజీలో)

నేడు లెజిస్లేచర్ పార్టీ కార్యవర్గ అత్యవసర సమావేశం

హైదరాబాద్, డిసెంబర్ 13 (యు.ఎన్.ఐ)

కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ కార్యవర్గాన్ని ముఖ్యమంత్రి శ్రీ పి.వి. నరసింహారావు రేపు అత్యవసరంగా సమావేశ పరుస్తున్నారు.

ఒకవానివెంట ఒకటి వేగంగావస్తున్న రాజకీయ పరిణామాలమధ్య జరుగుతున్న రేపటి కార్యవర్గ సమావేశానికి రాష్ట్ర మంత్రులందరిని ప్రత్యేక ఆహ్వానితులుగా పిలిచారు.

ముల్కీనిబంధనల సమస్యపై రాజీనామాలు సమర్పించి ప్రస్తుతం పర్యటనలు చేస్తున్న తొమ్మిదిమంది ఆంధ్ర మంత్రులుకూడా రేపు కార్యవర్గ సమావేశానికి హాజరుకావడం కోసం హైదరాబాద్‌కు తిరిగి వస్తారని అనుకొంటున్నారు.

రాష్ట్ర మంత్రివర్గం నేటి రాత్రి ముల్కీ నిబంధనలకు సంబంధించిన పార్లమెంటరీ బిల్లు తుది రూపాయదాన్ని చర్చించినట్టు తెలుస్తున్నది. ప్రస్తుతం నగరంలో ఉన్న మంత్రులే గాక, చీఫ్ సెక్రటరీ, అడిషనల్ చీఫ్ సెక్రటరీ, న్యాయ, రెవెన్యూ శాఖల కార్యదర్శులు, జి. ఎ. డి. రాజకీయ విభాగం డిప్యూటీ సెక్రటరీ కూడా, స్వల్ప వ్యవధిలో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి హాజరైనారు.

సహకారశాఖ మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు టెలిగ్రామ్ ద్వారా పంపిన రాజీనామా విషయాన్ని ముఖ్యమంత్రి నేటి రాత్రి ధ్రువపరిచారు. ఈ విషయంపై ఏ విధంగా చెప్పదలచుకొంటే రేపే చెపుతానని ముఖ్యమంత్రి యు. ఎన్. ఐ ప్రతినిధికి చెప్పారు. శ్రీ సుబ్బారావు రాజీనామాలోనూ తాజా పరిణామాలను గురించి ముఖ్యమంత్రి కేంద్రానికి టెలిఫోన్‌లో తెలియజేశారు.

సహకార మంత్రి బత్తిన సుబ్బారావు రాజీనామా

బాధ్యతలనుండి వెంటనే తప్పించవలసిందిగా ముఖ్యమంత్రికి అభ్యర్థన

విజయవాడ, డిసెంబర్ 13 (పి.టి.ఐ)

ముల్కీ నిబంధనల సమస్యపై ఆంధ్ర ప్రాంత ప్రజలు తీవ్రంగా అలజడి చెందుతున్న దృష్ట్యా, ఇక ఏ మాత్రం మంత్రి పదవిలో కొనసాగరం భావ్యం కాదని భావిస్తున్నానని పేర్కొంటూ సహకారశాఖ మంత్రి బత్తెన సుబ్బారావు నేడు నేరుగా ముఖ్యమంత్రికి తన రాజీనామా పంపారు.

"సహకార మంత్రి పదవి బాధ్యతల నుండి వెంటనే నన్ను తప్పించవలసిందిగా కోరుతూ టెలిగ్రామ్ ద్వారా ముఖ్యమంత్రికి శ్రీ సుబ్బారావు రాజీనామా పంపారు.

ప్రధాని ప్రకటించిన పంచ సూత్ర పథకంపై కొన్ని వివరణలను కోరుతూ రాజీనామా చేసిన తొమ్మిది మంది ఆంధ్ర మంత్రులలో శ్రీ సుబ్బారావు కూడాఒకరు.

రాజమండ్రిలోని తన నియోజకవర్గ ప్రజలతో సంప్రదించి భావి కార్యక్రమాన్ని నిర్ణయించుకుంటానని ఇక్కడి అధికారిక [illegible] సమావేశంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన చెప్పారు.

ఆ టెలిగ్రామును ధ్రువపరుస్తూ ముఖ్యమంత్రికి ఆయన తీర్ఘ ఉత్తరాన్ని రాశారు.

"మంత్రి పదవి బాధ్యతల నుండి వెంటనే తప్పించవలసినది"గా ఆయన కోరారు.

నేటి సాయంత్రం ఇక్కడ పత్రికా విలేకరులకు అందజేసిన ఆ లేఖాపాఠంలో ఇంకా ఇలా ఉన్నది:-

"నేను మంత్రి పదవిలో ఉన్న గత కొన్ని నెలలకాలంలో నాపై మీరు ఉంచిన విశ్వాసానికి ఈ సందర్భంలో మీకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

"అయితే, ముల్కీ నిబంధనల విషయంలో వివాదం ఉత్పన్నం కావడంవల్ల ఆంధ్ర ప్రాంతంలో ఏర్పడిన పరిస్థితి గురించి మీకుకూడా తెలుసు. ఈ ప్రాంత ప్రజలలో ఏర్పడిన అలజడి కలిగిన దృష్ట్యా, ఇంకా మంత్రి పదవిలో కొనసాగడం ఉచితం కాదని భావిస్తున్నాను.

"ప్రజల అభిప్రాయాలను అనుసరించి నాభావిపాత్రకన్ను నిర్ణయించుకోవలసిన సమయం వచ్చిందని ఒక ప్రజాప్రతినిధిగా భావిస్తున్నాను. కేవలం స్వప్రయోజనం కోరుతే నేను మంత్రి పదవి పట్టుకుని వేళ్ళాడుతున్నానని ఏమర్థ వస్తున్నప్పుడు నాలోలో మనోవేదన కలుగుతున్నది. ప్రజాభిప్రాయాన్ని గౌరవించడం ఉచితమని ప్రజాస్వామ్యంలో విశ్వాసంకల వ్యక్తిగా నేను అభిప్రాయ పడుతున్నాను.

"అందువల్ల, మంత్రి పదవికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నాను. ఆలస్యత లేకుండా వెంటనే నన్ను తప్పిస్తే కృతజ్ఞుడను"

నేరుగా ముఖ్యమంత్రికి రాజీనామా సమర్పించిన వార్త తెలియగానే ఎందరో అభిమానులు వచ్చి ఆయనను అభినందించారు.

నగరంలో నిషేధాజ్ఞలు ఉల్లంఘించి 29 మంది విద్యార్థుల అరెస్టు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, డిసెంబర్ 13

ప్రధాని పంచసూత్ర పథకానికి వ్యతిరేకంగా హైదరాబాద్ సికిందరాబాద్‌జంటనగరాలలో నేడు ప్రదర్శనలు జరిపి, నిషేధాజ్ఞలు ఉల్లంఘించడం ద్వారా ఇరవై తొమ్మిదిమంది విద్యార్థులు అరెస్టయినారు.

పంచసూత్ర పథకాన్ని చర్చించడానికి తెలంగాణా ప్రాంతీయ సంఘం విధానసభ భవనంలో సమావేశమవుతుండగా ఐదవ నెల నుంచి విద్యార్థులు ప్రదర్శనలు జరిపారు. పోలీసులపట్ల వారిని అదుపు [illegible] తరం ప్రతికా విలేకరులతో మాట్లాడుతూ ఆయన చెప్పారు.

"మంత్రి పదవి బాధ్యతల నుండి వెంటనే తప్పించవలసినది"గా ఆయన కోరారు.

నేటి సాయంత్రం ఇక్కడ పత్రికా విలేకరులకు అందజేసిన ఆ లేఖాపాఠంలో ఇంకా ఇలా ఉన్నది:-

"నేను మంత్రి పదవిలో ఉన్న గత కొన్ని నెలలకాలంలో నాపై మీరు ఉంచిన విశ్వాసానికి ఈ సందర్భంలో మీకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

"అయితే, ముల్కీ నిబంధనల విషయంలో వివాదం ఉత్పన్నం కావడంవల్ల ఆంధ్ర ప్రాంతంలో ఏర్పడిన పరిస్థితి గురించి మీకుకూడా తెలుసు. ఈ ప్రాంత ప్రజలలో ఏర్పడిన అలజడి కలిగిన దృష్ట్యా, ఇంకా మంత్రి పదవిలో కొనసాగడం ఉచితం కాదని భావిస్తున్నాను.

"ప్రజల అభిప్రాయాలను అనుసరించి నాభావిపాత్రకన్ను నిర్ణయించుకోవలసిన సమయం వచ్చిందని ఒక ప్రజాప్రతినిధిగా భావిస్తున్నాను. కేవలం స్వప్రయోజనం కోరుతే నేను మంత్రి పదవి పట్టుకుని వేళ్ళాడుతున్నానని ఏమర్థ వస్తున్నప్పుడు నాలోలో మనోవేదన కలుగుతున్నది. ప్రజాభిప్రాయాన్ని గౌరవించడం ఉచితమని ప్రజాస్వామ్యంలో విశ్వాసంకల వ్యక్తిగా నేను అభిప్రాయ పడుతున్నాను.

"అందువల్ల, మంత్రి పదవికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నాను. ఆలస్యత లేకుండా వెంటనే నన్ను తప్పిస్తే కృతజ్ఞుడను"

నేరుగా ముఖ్యమంత్రికి రాజీనామా

కొత్త ఎం. ఎల్. ఎ. క్వార్టర్స్ వద్ద పోలీస్ బందోబస్తు

హైదరాబాద్, డిసెంబర్ 13 (ఎ.ఎన్.ఎన్.)

కొత్త ఎం. ఎల్. ఎ. క్వార్టర్స్ వద్ద పోలీస్ బందోబస్తును పెంచారు. అక్కడి శాసన సభ్యులను కలుసుకొన దలచినవారు ముందుగా ఆయా సభ్యుల అంగీకారం పొందితేనే లోనికి వెళ్ళనిస్తారు.

ఇటీవల జిల్లాల నుండి వస్తున్న విద్యార్థులు ముల్కీ సమస్యపై శాసన సభ్యులపై ఒత్తిడి తెచ్చి దెబ్బలింపు చర్యలకు దిగుతున్నందున ముందు జాగ్రత్తగా ఈ ఏర్పాటును చేశారు.

విద్యార్థులు శాసన సభ్యుల గదులలో ప్రవేశించి వారిలోగెడిని పిడిగుద్దును ఎత్తుకొని విసరుతున్నారని వారి నియోజక వర్గాలకు వెళ్ళి అడుక్కొని ఉద్యోగాన్నారని కూడా పోలీసులు విద్యార్థులు అంటాయి కొత్తగా క్వార్టర్లు బెడ్డింగ్స్ కొనుక్కొంటే వాటిని తగలబెట్టుతామని బెదరింపుకుస్తున్నారు.

సికిందరాబాద్‌లో ప్రజాసమితి పంటిర్ల సత్యాగ్రహం

కింగ్స్‌వేలో నేటి ఉదయం తెలంగాణా ప్రజాసమితి పంటిర్ల షేర్ అజీజ్‌ఖాన్ రామారావు, వెంకటయ్య, సుందర్ సత్యాగ్రహంచేశారు.

వీధిలోవెళ్లే పందలాదిజనం ఈ సత్యాగ్రహాన్ని తిలకించారు. పోలీసులు సత్యాగ్రహులను అరెస్టుచేసి తీసుకొనివెళ్ళారు.

వరంగల్‌లో 34 మంది విద్యార్థుల అరెస్టు

వరంగల్ డిసెంబర్ 13 (పి. టి. ఐ)

వరంగల్‌లోని ముఖ్యమైన కూడలివద్ద నినాదాలు తిరస్కరించి ప్రత్యే తెలంగాణా నినాదాలు చేసిన 34 మంది విద్యార్థులను నేడు పోలీసులు అరెస్టు చేశారు.

చంద్రునిపై ఒకప్పుడు అగ్నిపర్వతాలు ప్రజ్వరిల్లిన చోటు శిలల సేకరణ

వ్యోమగాములకృషి సాఫల్యం: ఫలువైన సమాచారం లభించి యుకుశాస్త్రజ్ఞుల హర్షం

హూస్టన్, డిసెంబర్ 13 (యు.పి.ఐ)

చంద్రమండల ఉపరితలంపై ఒకప్పుడు అగ్నిపర్వతాలు వెలి నారింజ రంగుతో పర్వతిన ఒక క్రేటర్‌నుండి "అపోలో-17" వ్యోమ యాత్రికులద్వయం నేడు జియాలజీ శాస్త్ర రీత్యా అత్యంత విలువైన సమాచారాన్ని సేకరించారు.

వ్యోమగాములు యూజీన్ ఎ. సెర్నాన్, హారిసన్ హెచ్ "జాక్" స్మిత్ మిట్ చంద్రమండలంపై అత్యంత ప్రాచీనమైన రాళ్లను, కాలగర్భిలో పర్వతమానానికి అత్యంత సమీపంగా తూర్పుధరించిన రాళ్లనుకూడా సేకరించారు.

చంద్రునిపై దిగిన "చాలెంజర్" నౌక లోకి వ్యోమగాములు తాము సేకరించిన నమూనాలను చేర్చారు. వీటన్నింటి నుంచి భూమికి తిరిగితెచ్చిన తర్వాత పరిశోధనకు కొన్ని నెలలకాలం పడుతుంది.

నారింజ రంగు రాళ్ల జియాలజీశాస్త్ర రీత్యా అత్యంత విలువైనవి.

చంద్రోపరితలంపై సంచారం కోసం వీరికు వెళ్లిన ప్రత్యేక శకటంలో వ్యోమగాములు నేడు 19 కిలో మీటర్ల దూరం తిరిగారు. 7 గంటల 37 నిమిషాలసేపు సంచారం చేసి, భారత కాలమానం ప్రకారం 12-32 గంటలకు "చాలెంజర్"లోకి తిరిగి వచ్చారు. అప్పటికే వారు బాగా అలసిపోయి ఉన్నారు. ఐదే విలువైన నమూనాలు వారికి సంతోషం వారిలో స్పష్టంగా కనిపించింది. మిగిలిన కంటోలు పట్ట ఉన్న శాస్త్రజ్ఞులు కూడా ఇదే సంగతి పేర్కొన్నారు.

మూడవ వ్యోమగాడు రోనాల్డ్ ఇవాన్స్ "అపోలో"లో చంద్రుని చుట్టూ పరిభ్రమిస్తూ చంద్రోపరితలంపై ఇతర చోట్ల మరో మూడు అగ్ని పర్వతాల ఉనికిని కనుగొన్నారు.

సెర్నాన్, స్మిత్ నేటిరాత్రి మరో 7 గంటలసేపు చంద్రోపరితలంపై తిరిగి ఒహాయ ఈ శతాబ్దానికి అద్భుత మానవ సంచార కార్యక్రమాలను ముగింపుపలికారు.

వచ్చే మంగళవారానికి "అపోలో-17" వ్యోమగాములు భూమికి తిరిగివస్తారని ఉంది.

మంత్రులు ప్రసంగించిన మచిలీపట్నం సభలో గలభా

మచిలీపట్నం, డిసెంబర్ 13 (పి.టి.ఐ)

మంత్రులు శ్రీ కాసాని వెంకటరత్నం శ్రీ కర్రెమూర్తి నాయుడు నేటి రాత్రి ఇక్కడ ప్రసంగించిన సభలో గలభా జరిగి, సభను మధ్యలో ఆపివేయవలసి వచ్చింది.

ముల్కీ వ్యతిరేక నినాదాలుచేస్తూ వేదికపైకి తోసుకువచ్చిన ప్రదర్శకులు "జై ఆంధ్ర" పతాకాలను ధరించవలసినదిగా మంత్రులను పట్టుపట్టి చేశారు. పోలీసు అధికారులు మంత్రులను వారి కార్లవద్దకు తీసుకువెళ్ళవలసి వచ్చింది.

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రంలో రాయలసీమస్థానమేమిటి?

వివరణలకై ఆంధ్ర ప్రజాపరిషత్‌కు కడప, అనంతపూర్ జిల్లాల నాయకుల అభ్యర్థన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ డిసెంబర్ 13

ఆంధ్ర ప్రజా పరిషత్తు కోరుతున్న ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు వల్ల రాయలసీమ ప్రయోజనాలు ఎంత వరకు సాధించుకొనే వీలున్నదో నిర్ణయించడానికై నేడు రాయలసీమ నాయకులు 26 మంది ఆంధ్ర ప్రజా పరిషత్ నుండి ఐదు అంశాలపై వివరణలు కోరారు.

దీనివల్ల ముల్కీ సంక్షోభానికి మూడవ తూపం కూడా కల్పించినట్టయింది.

కడప జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఆర్. సూర్యనారాయణరెడ్డి, అనంతపూర్ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీ పి.వెంకటనారాయణ పంచాయత్ సమితుల అధ్యక్షులు అజిల్లాల న్యాయవాదులు, వాణిజ్యసంఘాల నాయకులు ఈ వివరణలు కోరుతూనే ఒక ప్రకటన చేశారు. వారు వివరణలు కోరిన ఐదు అంశాలు ఇవి:-

1. ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర రాజధానిని కర్నూల్‌లో ఏర్పాటు చేస్తారా? 2. రాయలసీమ అభివృద్ధిదోర్లను చట్టబద్ధంచేస్తూ వెనుకబడిన ప్రాంతాలఅభివృద్ధికి ప్రత్యేక నిధులు ఏర్పాటు చేస్తారా? ఆలాచేసినట్టయితే బడ్జెట్‌లో ఎంతశాతం రాయలసీమకు కేటాయిస్తారు? 3. కృష్ణానదీ జిల్లాలలో 50 శాతం రాయలసీమకు కేటాయిస్తారా? 4. రాయలసీమలో పరిశ్రమల అభివృద్ధికి ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటారా? 5. సర్కారు ఉద్యోగాలకు రాయలసీమ జిల్లాలకు మధ్య ఉద్యోగాలలో విద్యాసంస్థలలో వేతనం నిర్ణయిస్తారు?

"నీతిమార ప్రదీపిక" గ్రంథానికి కేంద్ర విద్యాశాఖ బహుమతి

న్యూఢిల్లీ, డిసెంబర్ 13 (యు.ఎన్.ఐ)

తమ మాతృభాష, హిందీ లేకనంస్కృతం కాక ఇతర భారతీయ భాషలలో వీరు గ్రంథాలను వ్రాసిన రచయితలకు 1971-72 సంవత్సరానికి అవార్డులను ఇవ్వడానికి విద్యా సాంఘిక సంక్షేమ శాఖ సాంస్కృతిక విభాగం వారు నిర్ణయించారు.

ఈ పోటీకి 33 ఎంట్రీలు రాగా 26 గ్రంథాలను పరిశీలనకు తీసుకున్నారు, వానిలో ఏడింటికి వెయ్యి రూపాయల చొప్పున బహుమతులను ఇవ్వడానికి నిర్ణయించారు.

బహుమతులను పొందిన గ్రంథాలు, శ్రీ (బెంగాలీ) శ్రీమతి సరోజిని నరహర్ కాపత్ సూర్కర్ 2.నిమిగంధా (గుజరాత్) శ్రీమతి మృదులాని ప్రభాకర్ దేశాయి 3. ముగిలు-మంజు (కన్నడ) జి. జయసింహారెడ్డి 4. తెనుగూడు (కన్నడ) కమారి టి. శాంతి 5. కలైవి పెరుమాళ్‌యిల్ (తమిళ్) శ్రీమతి గీతా రాజన్ 6. నీతిమార్గప్రదీపిక (తెలుగు) డి. సుబ్రహ్మణ్యం 7. షేరెనగ్మ (ఉర్దూ) రామ్‌ప్రకాశ్ సాహిర్ హోషియార్‌పూరి.

విద్యా మంత్రి ఎస్. నూరుల్‌హసన్ శనివారంనాడు ఈ గ్రంథాల రచయితలకు బహుమతులను ఇస్తారు.

ఆక్రమిత పాక్ ప్రాంతాలనుండి దళాల ఉపసంహరణ ప్రారంభం

న్యూఢిల్లీ, డిసెంబర్ 13 (పి.టి.ఐ)

గత సంవత్సరం డిసెంబరులో జరిగిన యుద్ధంలో భారతసైన్యాలు ఆక్రమించిన పశ్చిమ పాకిస్తాన్ భూభాగంలోనికొన్ని ప్రాంతాలనుండి సైన్యాల ఉపసంహరణ పారంభమైందనీ, మిగతా ప్రాంతాలనుండికూడా భారత సైన్యాల ఉపసంహరణను ప్రభుత్వాలు జరుగుతున్నాయనీ అధికారవార్తలు నేడు తెలియజేశాయి. అయితే ఏ ప్రాంతం నుండి సైన్యాల ఉపసంహరణ ప్రారంభ నుయిందో అధికారవర్గాలవారు తెలియజేయలేదు కాని ఇదివరలో లభించిన సూచనలను బట్టి నేడు సైన్యాల ఉపసంహరణ చార్‌మార్ విభాగంలో ప్రారంభం అయి ఉండవచ్చు.

అదీనేకే నిర్ణయంపై ఈనెల 11న భారత పాకిస్తాన్‌ల మధ్య జరిగిన ఒప్పందం ఆధారంగా ఈ ఉపసంహరణ ప్రారంభమైంది.

ఈ ఉపసంహరణ ఫలితంగా త్వరలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, పాకిస్తాన్ అధ్యక్షుడు జుల్. ఎ. భుట్టోకుమధ్య మరో శిఖరాగ్ర సమావేశానికై క్రిందిస్థాయి ఏర్పాట్లకు అవకాశం ఏర్పడుతుంది.

అయితే మరో శిఖరాగ్రసమావేశం త్వరలో జరుగక పోవచ్చునని అధికార వర్గాలవారు భావిస్తున్నారు.

రేపు ఒప్పందంలో 6వ అంశం ప్రకారం ఉభయపక్షాల ప్రతినిధులు ఉపఖండంలో సుస్థిరశాంతి స్థాపనకు ఏర్పాట్లను గురించి, యుద్ధ ఖైదీలు నిర్బంధితులైన ఇతర పౌరుల సమస్య, జమ్మూ-కాశ్మీర్ సమస్యపై తుది ఒప్పందం, దౌత్య సంబంధాల పునరుద్ధరణ సమస్యలపై అనుసరించవలసిన విధానాలను గురించి

(మిగతా 2వ పేజీలో)

విశాఖలో పది మంది కౌన్సిలర్ల రాజీనామా

విశాఖపట్టణం, డిసెంబర్ 13 (యు. ఎన్. ఐ)

ముల్కీ నిబంధనలపై ప్రధాని ప్రకటించిన పంచసూత్ర పథకంపట్ల నిరసనగా విశాఖపట్టణంలో పదిమంది మున్సిపల్ కౌన్సిలర్లు నేడు తమ పదవులకు రాజీనామా చేశారు.

నిషేధాజ్ఞలు ధిక్కరించిన నేరంపై ఐదుగురు బి.ఎన్.టి.యు.సి. కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు.

ప్రత్యేకరాష్ట్రఉద్యమాల పేరబలవంతపు వసూళ్ల నిరోధానికి చర్యలు

జిల్లా కలెక్టరుకు, పోలీస్ అధికారులకు ప్రభుత్వ ఆదేశం

హైదరాబాద్, డిసెంబర్ 13 (పి. ఎన్. ఎన్)

ముల్కీ ఆందోళన — ముల్కీ వ్యతిరేక ఆందోళనపేర ఉభయ ప్రాంతాలలో బలవంతంగా విరాళాలు వసూలు చేస్తున్న వారిపై వెంటనే చర్యతీసుకొనాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ప్రత్యేక తెలంగాణా, ప్రత్యేక ఆంధ్ర కోసం ఆందోళన చేస్తున్నవారు వచ్చిపోయే మోటార్‌కార్లు, లారీలను ఆపి బలవంతంగా విరాళాలు వసూలు చేస్తున్నారు. విరాళాలు ఇవ్వని శకటాలను తగులబెడతామని బెదరిస్తున్నారు. ఇట్టి ఆందోళనపరులను నిర్బంధించి కోర్టులలో హాజరు పరచాలని అన్ని జిల్లాలకలెక్టర్లకు, పోలీసు అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినది.

ఆంధ్ర ప్రాంతంలో ప్రయివేటుగా పర్యటించివస్తున్న ఒక అధికారి విశాఖ నుండి విజయవాడవచ్చేటపుడు తోవపొడుగునా ఆందోళనకారులకు వసూలుపాయిల పరకు చెల్లించవలసి వచ్చినది. విజయవాడ నుండి హైదరాబాదు చేరుకొనేవరకు మరో 80 రూపాయలు ఈ ప్రాంతం ఆందోళనకారులు వసూలుచేశారు. అయిన కారును తగులబెడతామని బెదరించినప్పుడు తప్పనిసరి పరిస్థితులలో డబ్బు చెల్లించక తప్పలేదు. ఆంధ్ర ప్రాంతం నుండి వస్తుండగా ఆందోళనపరులు ఇంతటగా జై ఆంధ్ర అని అయనతో నినాదం చేయించవలసిన అయన కారును 12 జిల్లాలలోనుండున్న ఆంధ్ర రాష్ట్ర పతాకాన్ని ఆతికించారు.

తెలంగాణా ప్రాంతంలోకూడా ఆందోళనపరులు ఐదురోట్ల అయనతో జైతెలంగాణా నినాదాలు చేయించారు. తెలంగాణాలో ప్రవేశించిన మొదటి స్థలంలో తెలంగాణా ఆందోళనపరులు అయన కారుపై గల ఆంధ్ర రాష్ట్ర పతాకాన్ని తొలగించారు. అట్లాచేసుకొని తెలంగాణా ఆందోళనపరులు కారుకు నిప్పంటించ ప్రయత్నించారని ఇరవైఐదు రూపాయలు చెల్లించి పోయే విధంగా తప్పించుకొనవలసినదిగా అయన తెలిపారు.

ఆంధ్ర ప్రాంతంలోనుండి వచ్చిన లారీడ్రైవరు నేడు తమ ఇబ్బందులను శాసన సభ్యురాలు శ్రీమతి జి. ఈశ్వరీబాయికి తెలుపుతున్నారు. ఆంధ్ర ప్రాంతంలో తమపట్ల బలవంతంగా విరాళాలు వసూలు చేశారని కొన్నిచోట్ల రసీదులు ఇచ్చారని వారు చెప్పారు. ఈ సమాచారాన్ని శ్రీమతి ఈశ్వరీబాయి ముఖ్యమంత్రి శ్రీ పి.వి. నరసింహారావు ఇనస్పెక్టర్ జనరల్ శర్మాణ రావులకు తెలియచేసి బలవంతపు వసూళ్ల నిరోధానికి తగుచర్య తీసుకొనవలసినదిగా కోరారు.

పంచాంగం

గురువారం-డిసెంబర్ 14

స్వస్తిశ్రీ చాంద్రమాన పరీధావినామ సంవత్సర మార్గశిర శుక్ల అష్టమి ఉద ఉం గం॥ 11-36 ని॥వరకు తదుపరి నవమి పూర్వాభాద్ర ఉదయం గం॥ 8-58 ని॥ల వరకు తర్వత ఉత్తరాభంద్ర వర్జ్యం సాయంత్రం 6-10 ని॥ల నుండి గం॥ 7-48 ని॥ల వరకు.

దినమంతయు సర్వసాధారణముగా అశుభము

ఉదయము శ్రీదారంగ సంబంధ విషయములకూ ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ స్పెక్యులేషన్‌కూ వ్యాపార సంబంధ విషయములకూ గృహవసతి నందు మార్పులకు అశుభము.

మధ్యాహ్న సాయం సమయములువ్యాపారపు ఒప్పందములకూ గృహములు కొనుగోలుచేయుటకూ ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ స్పెక్యులేషన్‌కూ బహిరంగ సరలకూ శుభముకాదు.

వ్యాపారరంగం: వెండిబంగారములు స్థాకులు పేర్లు ధర తగ్గును. నూనెలు, కొనెగింజలు ప్రత్తి, జనపనార యథాతథముగ నుండును.

ఆంధ్రభూమి

గురువారం, 14 డిసెంబర్ 1972

ప్రాథమిక సమస్యల విస్మరణ

రగిలిన వేలుకే తగులుతుందంటారు అనుభవజ్ఞులు:- మనదేశంలో వర్తమాన పరిణామాలనూ, పరిస్థితులనూ సింహావలోకనం చేస్తే, బహుశా అంతేననిపిస్తుంది:- మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రస్తుతం కరువు కాటకాల మధ్యనేకాక, బ్రహ్మాండమైన రాజకీయ ఉద్యమాల మధ్యలో సైతం ఉంది:- పొరుగు రాష్ట్రం తమిళనాడులో డి.ఎమ్.కె. అనుకూల, ప్రతికూల, భీషణ ఉద్యమ సంగ్రామాలే కాక, దారుణమైన తుఫాను ఫలితంగా ప్రాణనష్టం, ఆస్తినష్టం, పంటల నష్టం కలిగాయి:- ఆ రాష్ట్రంలో ఒక్క తంజావూరుజిల్లా లోనే సుమారు 45 వేల ఎకరాల వరిపంట తుఫానువల్ల సర్వనాశన మైనదట:- తంజావూరు జిల్లాను "తమిళనాడు ధాన్యాగారం" అంటారు:- మొత్తం రాష్ట్రంలో సంభవించిన నష్టం అంచనాలు యింకా తెలియలేదు:- నికరమైన సమాచారం లేనప్పుడు ఊహాల సహాయంతో నష్టాన్ని వర్ణిస్తూంటారు:- ఏమైతేనేమి, తమిళనాడు విషాదంలో మునిగింది:- ఆహార ధాన్యాల ఉత్పత్తికి పెద్ద దెబ్బ-నేటి సంక్లిష్ట సమయంలో-తగిలింది:- మన రాష్ట్రం యింకొకరకం విషాదావస్థను అనుభవిస్తున్నది:- వ్యవసాయానికి సంబంధించినంత వరకూ, ఒక జిల్లా రైతులు ఎదుర్కొంటున్న బాధగురించి మొన్న పత్రికలు వివరించాయి:- ఆంధ్ర ప్రాంతంలోని తూర్పు గోదావరి జిల్లా రైతులు నత్రజని రసాయనిక ఎరువు కంట్రోలు ధరకు దొరక్క బాధపడుతున్నారట:- ఎన్.జీ.వోల సమ్మె ఫలితంగా గవర్నమెంటు డిపోలనుండిగాని, సహకార సంఘాలనుండిగాని, ఎరువుల విక్రయం ఆగిపోయింది:- బజారులో ధర చూడబోతే, దారుణంగా ఆకాశందాకా పెరిగింది:- ఎక్కువ దిగుబడి నిచ్చే రకాల విత్తనాల నారుమళ్ళు నవంబరులో వేశారు:- క్రిందటి ఖరీఫ్ పంట బాగా దెబ్బతిన్నది:- వచ్చే రబీ పంటలోనైనా కాస్తంత తేరుకోవాలని రైతుల తాపత్రయం:- ఇంతలో రాజకీయోద్యమం వచ్చి పడింది:- తక్కిన దెల్లా జిల్లాల పరిస్థితిసైతం అలాగే ఉండి యుండాలి:- రాజకీయ తుఫాను ఆహారోత్పత్తికి [illegible] తున్నదా:- రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలోనూ అదే పరిస్థితి.

ఉత్తర భారత దేశంలోనూ, ఈ దక్షిణ రాష్ట్రాలలోనూ, ప్రస్తుతం వ్యవసాయ రంగం సంక్షోభంలో పడింది:- కారణాలు ఎక్కడికక్కడ భిన్నమైనవి:- దేశంలో ఆహార ధాన్యాలకు కొరత ఏర్పడింది:-ప్రకృతి వైపరీత్యాలు-అనావృష్టి, అతివృష్టి, వరదలు-అవి కొంత కారణం:- మానవుడు బుద్ధి పూర్వకంగా చేచేతులారా తెచ్చి పెడుతున్న అరిష్టాలు కొంత కారణం:- ఆద్యంతం అవినీతితో నిండిపోయిన ప్రభుత్వయంత్రాంగం, అక్రమ లాభాలకోసం నరుకు దాచివేసే వర్తక శిఖామణులూ, బ్లాక్‌మార్కెట్ పెద్దలూ, కలిసి ఆహార ధాన్యాలకు కృత్రిమంగా కొరత తెచ్చారు:- సుమారు నాలుగు మాసాలనుండి పరిస్థితి దిగజారడం ప్రారంభించింది:- ఐనప్పటికీ, కేంద్ర ప్రభుత్వమూ, ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలూ, నిజాన్ని కప్పిపెట్టి, "మసిపూసి మారేడు కాయ" చేసి, ప్రజల్ని మభ్యపెట్టడానికి ప్రయత్నించాయి:- కేంద్ర ప్రభుత్వం మొదట్లో గంభీరమైన ప్రగల్భాలు పలికింది:- అనావృష్టివలన వ్యవసాయోత్పత్తి తరిగిపోయినా, ఆందోళన పడనవసరంలేదనీ, ప్రభుత్వంవద్ద దేశం అవసరాలకు చాలినన్ని ధాన్యం నిల్వలున్నాయనీ, ఆహార ధాన్యాలను విదేశాలనుండి దిగుమతి చేసుకోవలసిన అవసరం ఎంత మాత్రం రాదనీ కేంద్రం ప్రకటిస్తూ వచ్చింది:- సర్కారు గణాంక వివరాలు సరియైనవి కావనీ, యథార్థపరిస్థితి భిన్నంగా ఉందనీ, విమర్శించినవారిని ప్రభుత్వం అప్పట్లో ఘాటుగా మందలించింది:- క్రమంగా సర్కారువారే నెమ్మది నెమ్మదిగా యథార్థాలను అంగీకరించడం ప్రారంభించారు:- కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ చవాన్‌గారు, ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకోవలసిన పరిస్థితి నిజంగా వచ్చిందని తెలియ చేశారు.

ఉన్న యథార్థమేమిటో ప్రజలకు చెప్పడానికి ప్రభుత్వానికి యిష్టం లేదు:- ప్రజలపట్ల ప్రభుత్వానికి నమ్మకం లేదు:- ప్రజల్ని అనుమానించడమే ప్రభుత్వానికి అలవాటు:- అంచేత మొదట్లో నిజాన్ని కప్పిపెట్టారు:- ఆ తరవాత, "ఆహార పదార్థాలను పొదువు చెయ్యండి:- భారీ విందులూ అవీ తగ్గించండి"—అని ప్రచారం ప్రారంభించారు:- ఆ తరవాతది మూడో ఘట్టం:- అమెరికా, కెనడా, ఆర్జెంటినా, మొదలైన దేశాలనుండి గోధుమలు దిగుమతి చేసుకోవడానికి ఒక పంచ ప్రయత్నాలు చేస్తూ, అంతా రహస్యంగా ఉంచారు:- దాపరికం దేనికి? ప్రజలకు తెలిస్తే ప్రతి మటిస్తారా?- మనం పండించలేనప్పుడు దిగుమతి చేసుకోవాలి:- కేంద్ర వ్యవసాయ, ఆహారశాఖ సహాయ మంత్రి శ్రీ షిండేగారు మొన్న దేశానికొక హామీ యిచ్చారు:- అకస్మాత్‌గా యిచ్చినహామీ అది:- విదేశాలనుండి ఆహార ధాన్యాల ఓడలు వాయువేగ, మనోవేగాలతో మనదేశం వస్తున్నాయనీ, జనవరి నాటికి వచ్చేస్తాయనీ, ప్రకటించారు:- నిజానికి ప్రజలకంటె పాలకులే ఎక్కువ కంగారు పడినట్లు కనిపిస్తున్నది:—ఎంతచేతంటే, ప్రభుత్వం దగ్గరున్న ధాన్యం నిల్వలు అతి శీఘ్రంగా తరిగిపోతున్నాయి:—క్రిందటి జూన్‌లో 95 లక్షల టన్నులున్న నిల్వలు, నాలుగు మాసాలు తిరిగేసరికి 86 లక్షల టన్నులకు దిగిపోయాయి:— ఇటీవల ఖరీఫ్ పంటనుండి ప్రొక్యూర్‌మెంటు ఎంత జోరుగా జరిగినా, అవసరాలకు చాలదు:— రానున్న గడ్డుకాలాన్ని సులభంగా ఊహించుకోవచ్చును:— మన రాష్ట్రంలో రాజకీయోద్యమం తుఫానువలె చెలరేగుతున్నది:— ప్రొక్యూరుమెంటు యంత్రాంగం ఎంతవరకూ సక్రమంగా నడుస్తుందో ఎవరూ చెప్పలేరు.

ఉన్న బాధలూ, అయోమయం, చాలవన్నట్లు, కాంగ్రెస్ అధిష్ఠానవర్గంవారు కొన్ని విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారు:- ఆహార ధాన్యాల టోకు వ్యాపారాన్ని ప్రభుత్వాలు చేపట్టాలని ఆదేశించారు:— నిర్వహణకు కావలసిన ఏర్పాట్లూ, సాధన సంపత్తీ, ఏవీ లేవు:— ఐనాసరే పాలసీ నిర్ణయాన్ని ఘనంగా ప్రకటించారు:- సరే, టోకు వ్యాపారాన్ని స్వాధీనం చేసుకుంటారు:— లెవీ ధాన్య సేకరణ కార్యక్రమాన్ని ఉధృతం చేస్తారు:— ఇవన్నీ వ్యవసాయదారుడిని ప్రోత్సహించడానికి ఉద్దేశించిన విప్లవాత్మక కార్యక్రమాలు:— ఇంక మన రాష్ట్రంలో భూస్వామ్య సంస్కరణలను యీ మాసంలోగా పూర్తిచెయ్యాలని మొదట్లో ప్రభుత్వం తన భీష్మ సంకల్పాన్ని ప్రకటించింది:— ఎలాంటి అవరోధాలు వచ్చినా సరే, అన్నింటినీ అధిగమించి, సంస్కరణలను అమలుజరిపి, భారీ భూస్వాముల కోరలు పీకడం తథ్యమని హెచ్చరించింది:— మంత్రులందరూ అహోరాత్రాలు రాష్ట్రమంతటా పర్యటించి, మీటింగులు ఏర్పాటుచేసి, భూస్వామ్య సంస్కరణలు వచ్చేస్తున్నాయని అందర్నీ హెచ్చరించారు:— ఇంతట్లో ముల్కీ ఉద్యమం కాస్తా వచ్చేసింది:— భూస్వామ్య సంస్కరణల ప్రసక్తి సైతం మూలపడింది:—ప్రస్తుతం మంత్రులెవరూ ఢిల్లీ మినహా మరొకచోటు సందర్శించడానికి సుముఖంగా లేరు:— ముల్కీ ఉద్యమంతో రాష్ట్రం ఉక్కిరిబిక్కిరి అవుతున్నది:— మన రాష్ట్రంలో ముల్కీ:— తమిళనాడులో ద్రవిడ మున్నేట్ర కజగమ్ అనుకూల, వ్యతిరేక, సంగ్రామాలు:—బీహారులో ఎన్‌జీవోలతోనూ, టీచర్లతోనూ పోరాటానికి దిగిన ప్రభుత్వం:— పంజాబ్, హర్యానా రాష్ట్రాలలో విద్యుచ్ఛక్తి కొరతవల్ల వ్యవసాయ రంగంలో అధికోత్పత్తి కార్యక్రమానికి అంతరాయం:— సర్వమూ రాజకీయం:— క్షీణిస్తున్న ఆర్థిక పరిస్థితి రాజకీయ అశాంతికి దారి తీస్తున్నది:— రాజకీయోద్యమాలు ఆర్థిక ప్రగతి కృషిని భగ్నం చేస్తున్నాయి:— పారిశ్రామిక, వ్యావసాయికరంగాలలో అధికోత్పత్తి లేనిదే జాతికి మనుగడ ఉండదన్న మూలసత్యాన్ని విస్మరించి, దేశప్రజలు వృథా ఉద్రేకాలతో సతమత మవుతున్నారు:— ఇంట్లో జనం ఎక్కువ, సంభారాలు తక్కువ:— కష్టించడానికి బదులు కలహాలతో తన్నుకుంటే కడుపు నిండుతుందని ప్రజలు భావిస్తున్నారు.

స్థానికులకు నష్టం లేని రీతిలో అన్యప్రాంతీయులకు ఉద్యోగాలు

ప్రభుత్వవిధానంపై లోక్‌సభలో ప్రధానిప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 13 (యు.ఎన్.ఐ)

భారతీయులెవరైనా దేశంలోని ఏ ప్రాంతంలోనైనా పని చేయవచ్చనే సూత్రానికే ప్రభుత్వం కట్టుబడి ఉన్నదనీ, అయితే అసలే నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉన్న ప్రాంతాలకు అధిక సంఖ్యలో వచ్చి ఇతర ప్రాంతాలవారు ఉద్యోగాలు సంపాదిస్తేఉద్రిక్తతలు చెలరగక తప్పదనీ, అందువల్ల ఈ విషయంలో స్థానికుల ఉద్యోగావకాశాలకు భంగం కలుగని వైఖరి తీసుకోవాలనీ ప్రధాని ఇందిరాగాంధీ నేడు లోక్‌సభలో చెప్పారు.

కొన్ని రాష్ట్రాలు కేవలం తమ ప్రాంతం వారికే ఉద్యోగాలు ఇవ్వాలనే వైఖరి తీసుకుంటున్నాయనీ పలువురు సభ్యులు ఆందోళన ప్రకటించిన సందర్భంలో ఆమె పై విధంగా చెప్పారు.

ఎవరైనా వ్యక్తి చాలా కాలంగా ఒక ప్రాంతంలో ఉన్నప్పుడు ఆ వ్యక్తి పూర్వీకులు అన్యప్రాంతం వారనే కారణంపై ఆ వ్యక్తిపట్ల వివక్షత చూపరాదని ప్రధాని అన్నారు. నైపుణ్యంతో అవసరంలేని ఉద్యోగాల విషయంలో కూడా అటువంటి వారిపట్ల వివక్షత చూపరాదని ప్రధాని అన్నారు.

బీహారీలకే ఉద్యోగాలు ఇవ్వవలసినదిగా బీహార్‌లోని టాటా కంపెనీలను బీహార్ ప్రభుత్వం సూచించినదనే మాట వాస్తవమేనా అని శ్రీ ప్రబోధ్‌చంద్ర ప్రశ్నించారు.

అటువంటి సమాచారమేమీ కేంద్రానికి అందలేదనీ, సభ్యుడు కనక నిర్దిష్టమైన సంఘటనలు తెలిపితే విచారించగలమని హోమ్ శాఖ సహాయ మంత్రి మిర్దా సమాధానమిచ్చారు.

ఉన్నత పదవులకు అఖిలభారత స్థాయిలో నియామకాలు జరగాలనీ, 500 రూపాయలలోపు ఉద్యోగాలలో స్థానికులకు ప్రాధాన్యం ఇవ్వాలనీ ప్రభుత్వరంగ సంస్థలకు ప్రభుత్వం ఈవరకే ఆదేశాలు జారీ చేసినట్టు మరో ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన చెప్పారు.

తెలంగాణా సివిల్ అసిస్టెంట్ సర్జన సంఘం

హైదరాబాద్, డిసెంబర్ 13

ఉస్మానియా మెడికల్ కాలేజ, గాంధీ మెడికల్ కాలేజి సివిల్ అసిస్టెంట్ సర్జన్ల ప్రతినిధులు నేడు గాంధీ మెడికల్ కాలేజిలో సమావేశమై తెలంగాణా సివిల్ అసిస్టెంట్ సర్జన్ల సంఘాన్ని ఏర్పాటు చేయడానికి నిర్ణయించారు. తెలంగాణ జిల్లాలు పంటనగరాల ప్రభుత్వఆస్పత్రుల సివిల్ అసిస్టెంట్ సర్జన్ల సమావేశం 17వ తేదీ ఉదయం 11 గంటలకు [illegible] మెడికల్ కాలేజిఆడిటోరియంలో జరుగుతుంది. కన్వీనర్‌గా డాక్టర్ డి.తిరుపతిరావు ఎన్నికయినారు.

ప్రత్యేక రాష్ట్రానికై ఇస్మాయిల్ ఖాన్‌పేట విద్యార్థిసంఘం విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబర్ 13

ప్రధాని పంచసూత్ర పథకం తెలంగాణా ప్రజలకు సంతృప్తికరంగాలేదని ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు చేయాలని ఇస్మాయిల్‌ఖాన్‌పేట విద్యార్థి సంఘం కోరినది.

తెలంగాణా మంత్రులు శాసన సభ్యులు ప్రత్యేక రాష్ట్రంకోసం కృషిచేయాలని ఈ సంఘం విజ్ఞప్తి చేసినది.

ఉభయ ప్రాంతాల్లోని ప్రత్యేకరాష్ట్రవాదులతో త్వరలో సమావేశం

తెలుగు ప్రజాసమితి నిర్ణయం

విజయవాడ, డిసెంబర్ 13 (పి.టి.ఐ)

ప్రత్యేక రాష్ట్ర సాధనకు కట్టుబడి ఉన్న ఉభయ ప్రాంతాలవారి సమావేశాన్ని విజయపురి (నాగార్జునసాగర్)వద్ద ఏర్పాటు చేయాలని తెలుగు ప్రజాసమితి కార్యవర్గం నేడు నిర్ణయించింది.

సమావేశ తేదీని త్వరలో ప్రకటించగలనని సమితిఅధ్యక్షుడు టి.ఎస్. ప్రసాదరావు తెలిపారు.

ఉభయ ప్రాంతాల ప్రజలమధ్య సామరస్య సంబంధాల కొనసాగింపునకు కృషి చేయాలనీ, ఏ ప్రాంతంలోనూ అన్యప్రాంతీయులకు ఇబ్బంది కలగకుండా చూడాలనీ ఉభయప్రాంతాల నాయకులకూ కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

హిందీ పరీక్షలకు తేదీ పొడిగింపు

హైదరాబాద్, డిసెంబర్ 13

దక్షిణభారతహిందీ ప్రచారసభఆంధ్ర శాఖవారు జిల్లావారీ 18వ తేదీనుండి జరగనున్న ప్రాథమిక, మధ్యమ, రాష్ట్రభాషా హిందీ పరీక్షలకు దరఖాస్తు ఫారములు, రుసుము స్వీకరించు గడువుతేదీ మిర్యాలగూడెం కారణంగా డిసెంబర్ 20వరకు లేదు ఫీజుతో డిసెంబరు 30వరకు, పొడిగించుకు ఉరగినది. హిందీ ప్రభారకులు, విద్యార్థులు ఈ అవకాశమును వినియోగించుకోగలరు.

16 నుండి నగరంలో గీతోపన్యాస కార్యక్రమాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 13

స్వామి చిన్మయానంద శిష్యుడు బ్రహ్మచారి హరిదాస్ ఈనెల 16వ తేదీనుండి ప్రతిరోజు సాయంత్రం 6-30 గంటలకు తిలక్‌రోడ్‌లోని సాయంకాలపు న్యాయకళాశాలలో భగవత్ గీతపై ఉపన్యసిస్తారు. పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి శ్రీ పి. ఎల్. శివరాం 16న కార్యక్రమాలను ప్రారంభిస్తారు.

ఈనెల 17 నుండి ప్రతిరోజు ఉదయం 7 గంటలకు 'వివేక చూడామణి'పై లిబర్టీ భవనంవైగల ఎంబసీ హాలులో ఆయన ప్రసంగిస్తారు. రాష్ట్ర అటవీ సంరక్షణాధికారి శ్రీ పొలత్‌రాయ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు.

విజయవాడలో రిక్షా డ్రైవర సమ్మె

విజయవాడ, డిసెంబర్ 13 (పి.టి.ఐ)

కిరాయి హెచ్చించాలనే యజమానుల డిమాండ్‌పట్ల నిరసనగా రిక్షా డ్రయివర్లు నేడు సమ్మె చేయడంతో విజయవాడలో నేడు ఒక్క సైకిల్ రిక్షాకూడా రోడ్డుమీద లేదు.

ఎనిమిది గంటలకు రూపాయిన్నర కిరాయి ఇవ్వాలని యజమానులు డిమాండ్ చేస్తున్నారనీ, ప్రస్తుతం ఒక రూపాయి 96 పైసలు మాత్రమే ఉన్నదనీ రిక్షా డ్రయివర్ల ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఈ వివాద పరిష్కారానికి రిక్షా డ్రయివర్ల ప్రతినిధులు, యజమానుల ప్రతినిధులు పోలీస్ సూపరింటెండెంట్‌లో సమావేశమవుతున్నట్టు తెలిసింది.

తెలంగాణాప్రాంతీయ సంఘ తీర్మానం

(1వ పేజీ తరువాయి)

వరకు వర్తించాలని పంచసూత్ర పథకంలో సూచించారు.

[illegible] వెనుకబడి తెలంగాణ వర్తింపజేయాలని ప్రాంతీయ సంఘం కోరినట్టు తెలిసినది.

పంచసూత్ర పథకం అమలుచేయడానికై నియమించవలసినయంత్రాంగాన్ని కూడా ప్రాంతీయసంఘం సూచించినట్టు తెలిసినది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఇద్దరు నిపుణులు సభ్యులుగా ఉన్నతాధికార సంఘాన్ని నియమించాలని సూచించారు.

స్థానిక స్వపరిపాలనా సంస్థలు; పంచాయతీరాజ్ సంస్థలు, ఉస్మానియా యూనివర్సిటీలాంటివాటి ద్వారా ఏర్పాటయిన సంస్థలు కాల్పొరేషన్లు వివిధబోర్డులు, సహకార సంస్థలలోని ఉద్యోగాలన్నిటికీ రక్షణలు రిజర్వేషన్లు సూత్రాన్ని వర్తింపజేయాలని ప్రాంతీయ సంఘంకోరినది.

మిగతా కార్యాలయాలలో దేనినీ స్పృశించకుండా నగర పోలీసు విభాగాన్ని మాత్రమే ఉమ్మడి విభాగంగా మార్చడానికి హేతువు గోచరించడం లేదని ప్రాంతీయ సంఘం అభిప్రాయ పడినది. నగరంలోని మిగతా విభాగాలకు శాఖలకులభించిన రక్షణలు నగర పోలీసు విభాగానికిలభించడం ప్రభుత్వ ప్రయోజనాల దృష్ట్యా ఎంతైనా అవసరం. పోలీసు శాఖ విషయం వచ్చినప్పుడు ప్రాంతీయాభిమానానికి సమస్యలను లేవనెత్తడం వాంఛనీయం కాదని చెబుతూ, 1969లో ప్రత్యేక తెలంగాణా ఉద్యమ సందర్భంలో నగర పోలీసుల కర్తవ్య పాలనను మెచ్చి ప్రభుత్వం పార్లమెంటు, బహుమతులు కుదిపించిన విషయాన్ని ప్రాంతీయ సంఘం తన తీర్మానంలో ప్రస్తావించింది.

తెలంగాణాకు ప్రత్యేక బడ్జెటు పద్ధతినీ, ప్రాంతీయ సంఘాన్నీ రద్దు చేయాలన్న ఆంధ్ర నాయకుల అభ్యర్థనను ప్రాంతీయ సంఘం విమర్శించినట్టు తెలిసినది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పుడు నాయకులు ఇచ్చిన వాగ్దానాలకు హామీలకు ఈ కోర్కెపూర్తిగా విరుద్ధమైనదని తీర్మానంలో ప్రకటించారు.

అధ్యాపకుల ప్రమోషన్లపై అవసర చర్యలు

నిజామాబాద్ జిల్లాపరిషత్తు అధ్యక్షుని హామీ

నిజామాబాద్, డిసెంబర్ 13

ఇంతవరకు కూడా ప్రమోషన్లు పొందకుండా ఉన్న అధ్యాపకులకు సూర్యమైనంత త్వరలో ప్రమోషన్లు లభించే విధంగా అవసర చర్యలు గైకొంటానని నిజామాబాద్ జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ కె. ఆర్. రాజారెడ్డి హామీ ఇచ్చారు.

ఆర్మూర్‌లోని తన స్వగృహంలో ఇటీవల ఏర్పాటయిన జిల్లా పంచాయతీరాజ్ అధ్యాపకుల సంఘ కార్యవర్గసమావేశంలో మాట్లాడుతూ శ్రీ రెడ్డి పై విధంగా హామీ ఇచ్చారు.

తెలంగాణాలోని మిగతా జిల్లాల పంచాయతీ అధ్యాపకులకు పదినెలల క్రితమే ప్రమోషన్లు లభించాయని ఈ జిల్లావారికి ఇకనైనా ప్రమోషన్లు లభించే విధంగా అవసర చర్యలు గైకొన వలసిందిగా అంతకుముందు జిల్లాపరిషత్తు అధ్యక్షుని కార్యవర్గం అభ్యర్థించినది.

పారిశ్రామిక ప్రదర్శన ప్రారంభోత్సవానికి అక్బర్ అలీఖాన్ సమ్మతి

హైదరాబాద్, డిసెంబర్ 13 (పి.టి.ఐ)

వచ్చే జనవరి 1న ఇక్కడ 38వ పారిశ్రామిక ప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేయటానికై ప్రదర్శన నిర్వాహకులు పంపిన ఆహ్వానానికి ఉత్తర ప్రదేశ్ గవర్నర్ శ్రీ అక్బర్ అలీఖాన్ సమ్మతించారని ప్రదర్శన అధికార ప్రతినిధి నేడు తెలియజేశారు.

ఈ ప్రదర్శన జనవరి 1 నుండి 40 రోజులు కొనసాగుతుందని కూడా ఆయన చెప్పారు.

"శివం" భవనం ప్రారంభోత్సవం వాయిదా

హైదరాబాద్, డిసెంబర్ 13 (పి.టి.ఐ)

నగరంలో శివలింగం ఆకారంలో నిర్మించిన "శివం" భవనానికి ఈ నెల 16న భగవాన్ శ్రీ సత్యసాయిబాబా ప్రారంభోత్సవం చేయటానికై ఏర్పాటు చేసిన కార్యక్రమం వాయిదా పడిందనీ అందువల్ల 17న జరగవలసిన ప్రత్యేక సమావేశం కూడా వాయిదా పడిందనీ శ్రీ సత్యసాయి సేవా సమితి నేడు తెలియజేసింది.

కంటోన్మెంట్ యువ నాయకుల సూచన

సికింద్రాబాద్, డిసెంబర్ 13

ఆంధ్ర ప్రాంత మంత్రులు ఆంధ్ర ప్రజల భావాలతో పూర్తిగా ఏకీభవిస్తూ సరిహద్దుదగ్గర తెలంగాణా మంత్రులు అలా చేయడం లేదని సికింద్రాబాద్ కంటోన్మెంట్ నేషనల్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు శ్రీ జె. ఆనందరావు కంటోన్మెంట్ యూత్ అసోసియేషన్ కన్వీనర్ యస్. ఎస్. అశోక్ విమర్శించారు. డాక్టర్ చెన్నారెడ్డి 1969 సు జ్ఞాపకం చేసుకుని బహిరంగా ప్రత్యేక రాష్ట్రవాదాన్ని బలపరచి ఉద్యమం నడపడానికి ముందుకు రావాలని కోరారు.

కోర్టుకు హాజరవడానికి తమిళనాడు డిప్యూటీ స్పీకర్ నిరాకరణ

మద్రాస్, డిసెంబర్ 13 (యు.ఎన్.ఐ)

స్పీకర్ పదవినుండి తనను తొలగించడం చెల్లదని కె.ఎ. పట్టియలగన్ పెట్టుకున్న కేసులో మద్రాస్ హైకోర్టుకు హాజరవడానికి తమిళనాడు డిప్యూటీ స్పీకర్ పి. శ్రీనివాసన్ నిరాకరించారు.

తమ బాధ్యతల నిర్వహణలో కోర్టు అధికారం చెల్లనేరదని తాము కోర్టుకు హాజరు కావలసిన అవసరంలేదని రాజ్యాంగం 212 ప్రకరణను అనుసరించి తాము ఈ నిర్ణయాన్ని తీసుకున్నామని శ్రీనివాసన్ తమిళనాడు విధానసభలో ఒక ప్రకటన చేశారు.

న్యాయవ్యవస్థ, శాసనసభ, ప్రభుత్వం రాజ్యాంగానికి మూడు అంగాలనీ న్యాయవ్యవస్థ శాసనసభ తమ పరిధిలో సర్వాధికారాన్ని కలిగి ఉన్నవనీ తమపై కోర్టు అధికారం చెల్లనేరదనీ ఆయన తెలిపారు. 1960 లో అప్పుడు స్పీకర్‌గా ఉన్న డాక్టర్ యస్. కృష్ణారావు కోర్టు అధికారం అసెంబ్లీపై చెల్లనేరదని ఇట్టే వైఖరినే అవలంబించారు.

సేనల ఉపసంహరణ

(1వ పేజీ తరువాయి)

చర్చలు పూర్తిఅయేవరకు పరోక్ష శిఖరాగ్ర సమావేశానికి అవకాశం ఉండదని వారు భావిస్తున్నారు.

ఢాకా టాక్ నుండి సేనలను ఉపసంహరించటం ద్వారా మునావర్ తాపీకి పాకిస్తాన్ ఎదురుగా ఉన్న మూడు రోడ్లు కూడా లిబరేషన్ భూభాగం అధీన రేఖలోని భాగం కాదని పాకిస్తాన్ స్పష్టం చేసింది అధికార వర్గాలు తెలియజేశాయి.

సిమ్లా ఒప్పందంలోని నాలవ పేరాలో 1వ అంశం ప్రకారం ఢాకా సైన్యాలను ఢాకా టాక్ నుండీ, భారత సైన్యాలను కళ్యాణ్‌గర్ "బిహెస్వ్‌నెక్" నుండీ ఉపసంహరించాలని నిర్ణయమై ఉందనీ, ఈ ప్రాంతమే భారత-పాక్ దేశాల సరిహద్దు అనే విషయం స్పష్టపడుతున్నదనీ వారు తెలియజేశారు.

పత్రభాష్యం తగదు

ఆర్యా!

ఈ నాటి ఉదయము పత్రికలు చదివిన తర్వాత చాలా ఆశ్చర్యకర పరిణామాలకు దారితీయగలవు. ఆంధ్రమంత్రుల ప్రకటన ఖండించక తప్పలేదు. మంత్రులైనవారు బాధ్యతగల అధికారంలోవుండి ముఖ్యమంత్రిగారు తమను చెడదారి పట్టించారని తామేదో చిన్నపిల్లల చందమున పెద్దలోపట్టినామని చెప్పడము పంచనోదేశముతప్ప మరియేమీకాదు. మంత్రివర్గ సహచరులుగా మీబాధ్యతలు మీతోపాటు గురించి మాట్లాడవలసిన అవసరం నాకులేదు. కాని పుర్వయ ప్రాంతాల ప్రజలకు బాధ్యతవహించిన మంత్రులు పుడియకొరకూట మాట్లాడి ప్రజలను తికమక పెట్టడమేకాక ప్రజల దృష్టిలో చులకన కావడముకూడా సంభవమన్న సంగతి మంత్రులు గమనించగలరని కోరుచున్నాను. ఉత్తర ప్రాంతాల 'సంతోష' సమయంలో మీరు యిచ్చినహామీలనునమ్మి ఆమోదించి ఆంధ్రప్రాంతము ఏకముకావడానికి తెలంగాణా ప్రజలు తోడుపడినారు. కాని పదహారు (16) సంవత్సరాల పరిపాలన అనుభవములో అధిక సంఖ్యాకులైన ఆంధ్రప్రాంతీయులు అధికారములోవుండి చట్టబద్ధమైన హామీలు పబ్లిక్ ఎంప్లాయిమెంటు చట్టము ప్రాంతీయ సంఘము ప్రత్యేక బడ్జెటు ఎన్ని వున్నప్పటికీ ఆదిన మాటకు విలువలేని విధముగా బాధ్యత గలవారు లోబుకు ఒక మాట, మాట్లాడడము తెలంగాణా ప్రజలు కాని ఆంధ్ర ప్రజలు కాని హర్షించకూడదు. తెలంగాణా ప్రజలు మూడు సంవత్సరాలకు పూర్వము ప్రత్యేక రాష్ట్రము కావాలన్న కాంక్ష అద్భుతమైన పుచ్యమము ద్వారా కాక ఎన్నికల ద్వారా కూడ వెలిపుచ్చడము జరిగినది అయినా, (16) పదహారు సంవత్సరాలు అజిచివేత పద్ధతిన ప్రవర్తించి యేపరిస్థితులలో కూడా రాష్ట్ర విభజన జరుగకూడదన్న పెద్దలు పొరపాట్లు సవరించుకొనగలమన్న పెద్దలు ఈనాడు ఆ హామీలను రద్దు చేయడము కాని లేదా ప్రత్యేకరాష్ట్రము కావాలనడము కాని హాస్యాస్పదము కాదా అని ప్రశ్నించుచున్నాను. ఇందిరాగాంధి గారి భాధ్యతగల నాయకత్వములో యిచ్చిపుచ్చుకునే ధోరణి [illegible] ఉంగిసలుపెంచకుండా కేంద్ర ప్రభుత్వాన్ని వంచించి తమకోరికలను నెరవేర్చుకొనుటకు తటపటాయించడము, కేంద్ర ప్రభుత్వము, రాష్ట్ర నాయకత్వము గమనించి వుంటుంది. ఇందిరాగాంధి గారి శీర్షం-తెలంగాణా వెనుకబడిన ప్రజలను తృప్తిపరచడము లేదు. అయినా సమైక్య రాష్ట్రములో సర్దుబాటుకంగీకరించి తమ సహజ స్వభావాన్ని మరొకసారి రుజువుపరచుకొన్నారు. కాని తద్విరుద్ధముగా ఆంధ్ర మంత్రులు కుట్ర ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర నాయకత్వాన్ని వంచించి చట్టబద్ధమైన రక్షణలు కూడా లేకుండ చేయటకు చేస్తున్న ప్రయత్నము అని ప్రజాప్రతినిధిగా నేను భావిస్తున్నాను. కేంద్ర ప్రభుత్వము గాని, రాష్ట్ర నాయకత్వముగాని ఎటువంటి రాజకీయ వత్తిడులకు లోనుకాకుండ తెలంగాణా ప్రజల న్యాయమైన కోరికలను చట్టబద్ధమైన హక్కులను రక్షించడములో కృతకృత్యులు కాగలరని లేదియదల ప్రత్యేక రాష్ట్రము కావాలన్న కోరికను తెలంగాణా ప్రజలు విసనాడలేదని లేపలమ కొన్ని రక్షణలు వున్నంత మాత్రాన వాటిని ప్రథమ, శ్రేణి ద్వితీయ శ్రేణియని చిత్రంచడము రాజకీయ దురుద్దేశాలకు నిదర్శనము. రాజ్యాంగ బద్ధముగా, కొన్ని వర్గాలకు వారి వెనుక ఒడిన తరగతులని గమనించి రిజర్వేషన్లు యిచ్చి యున్నారు. అయిన వారిని ప్రథమ, శ్రేణి పౌరులుగా గుర్తించడము లేనపుడు అదేప్రాతిపదికపై తెలంగాణా ప్రాంతానికి రక్

దివాన్‌దేవిడి వద్ద వేలం అమ్మకం

17-12-1972 ఆదివారం ఉదయం 10-00 గంటలనుండి పెద్ద మొత్తంలో వున్న రంగూన్ టెక్‌వుడ్ దూలాలు, తలుపులు, కిటికీలు, పాలిష్ చేయబడిన రాళ్ళు, షాహాబాద్ రాళ్ళు, కరుగేటెడ్ షీంక్ రేకులు మరియు ఫర్నిచర్‌కోసం టెక్కు ఇతర నిర్మాణ వస్తువులు, అలంకరణ వస్తువులు మరియు వివిధ గృహోపకరణ వస్తువులు, మంచినీటితో నడుస్తున్నట్టి టెలిఫోను విభాగమునకు చెందిన సం. ఎపియు 2245 జీప్‌కారు మరియు (68) సంచుల కాచు పుండలకొలది ఉర్దూ లో పుస్తకములు. 16-12-72 తేది ఉదయం 9-00 గంటల నుండి రాత్రి 5-00 వరకు వస్తువులు తనిఖీ చేసుకోవచ్చును.

జె. మూసా అండ్ సన్స్ ఆక్షనీర్స్
ఫోను: 44111

(ARTEX)

నిజామాబాదు పిలుపు

నూతన యవ్వనం పొందండి

దాంపత్య సుఖం అనుభవించండి — సంపూర్ణ ఆరోగ్యం పొందండి

కవిరాజు, ఆయుర్వేద భూషణ **డాక్టర్ రావు** సెక్సు ప్రత్యేక నిపుణులు
హెచ్. ఓ; మహాంకాళీస్ట్రీటు సికింద్రాబాదు

అన్ని విధముల రోగులకు మందులనీయగలరు పీరు దీర్ఘ వ్యాధులకైనను సరియైన నిర్ణయముచేసి నివారణ చేయుటలో నిపుణులు ముఖ్యముగా యవ్వన వీర్యమును; సత్తువను కల్గించు దివ్యఔషధముల నీయగలరు సెక్సు వ్యాధులకు జయప్రదముగా చికిత్స చేయునను ప్రసిద్ధి పొందియున్న ప్రధాన సిద్ధ వైద్యులైన వీరితో సంప్రతించండి మీరు నిరుత్సాహముగాను బలహీనముగాను బాలా కాలంనుండి బాధపడుచున్నవారు, అనేకవిధములుగా సాధారణమందులను తీసుకొనుటవలన వ్యాధి నయమగాక విసుగుచెందినవారు మాతో సంప్రతించి జీవిత సుఖము పొందగలరు. పూర్తిగా సంతృప్తి కలిగించే ఔషధములనీయగలరు

నిజామాబాదు శాంతినివాస్‌లాడ్జి, స్టేషన్‌రోడ్, ఫోను 320
దిని 14-12-72 నుండి 15-12-72 వరకు
ఉదయం 8 గంటలనుండి సాయంత్రం 8-00 గంటల వరకు

సంప్రదించు ఫీజు రు. 5/-

హైదరాబాదు టెలిఫోన్స్

ముషీరాబాదు ఎక్చేంజి - 2400 లైన్లతో ప్రారంభం

ముషీరాబాదు టెలిఫోను ఎక్చేంజి 16-12-1972 తేది సాయంత్రం 6-00 గంటలకు ప్రారంభింపబడును. సికింద్రాబాదు మరియు సైఫాబాదు ఎక్చేంజీలకు చెందిన మీమారు 1900 టెలిఫోనులు ఆ సమయంలో ముషీరాబాదుకు మార్చబడును. సింబర్లు మార్చబడిన చందాదార్ల ప్రతి ఒక్కరికి ఈ విషయం తెలుపబడినది. ఇంట నగరాల్లోని ప్రతి చందాదారునికి విడిగా నూతన నంబర్ల జాబితా పంపబడినవి. టెలిఫోను ఉపయోగించేవారు కాల్స్ చేసే ముందు డైరెక్టరీతోబాటు ఈ జాబితానుగూడ చూచుకొనవలయునని కోరడమైనది. ముషీరాబాదు నూతన ఎక్చేంజీలోని ప్రాంతములు క్రింద తెలుపబడినవి.

1. ముషీరాబాదు
2. చిక్కడపల్లి
3. నల్లకుంటబార్డు
4. బాకారమ్
5. అశోకనగర్
6. భోలక్‌పూర్
7. వివేకనగర్
8. హుమాయత్‌నగర్‌లో భాగం
9. దోమలగూడ
10. పద్మారావునగర్
11. రామ్‌నగర్
12. బాకర్‌లాన్
13. అజమాబాద్
14. అడిక్‌మెట్‌లో భాగం

డిస్ట్రిక్ట్ మేనేజరు టెలిఫోన్స్
హైదరాబాద్-500038.

evsrest/365a/ACVII Tel

దగ్గు యొక్క 4 స్థానములనూ ఎదుర్కొంటుంది.

గ్లైకోడిన్

నాలుగు విధాలుగా దగ్గు నుండి పూర్తి ఉపశమనాన్ని కలిగించే ఒకే మందు
□ మెదడులో—గ్లైకోడిన్ దగ్గు యొక్క కేంద్రాన్ని అదుపులో పెడుతుంది.
□ గొంతులో—గ్లైకోడిన్ కఫమును విడదీసి, గొంతుక గరగర బాధల నుంచి ఉపశమనాన్ని కలిగిస్తుంది. □ రొమ్ములో—గ్లైకోడిన్ దిగువకు పోయిన స్రావములను నడరించి సులభంగా ఊపిరి పీల్చేలా చేస్తుంది. □ ఊపిరితిత్తులలో—గ్లైకోడిన్ అడ్డుపడిన ద్రవములను, కఫమును నడరిస్తుంది.
దగ్గునుండి పూర్తిగా ఉపశమనాన్ని కలిగించుటలో గ్లైకోడిన్‌లా ఏమంటూ పనిచేయదు.
• త్వరగా పనిచేసేది • రుచిగా వుండేది • అదా ఉండనది.
భారతదేశంలో దగ్గుకు అంతంలా బాగా అతి నమ్మకమైన మందు

పంచసూత్ర పథకానికి తెలంగాణా సిబ్బంది సంఘాల వ్యతిరేకత

నిజామాబాద్, డిసెంబర్ 13

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నిజామాబాద్‌శాఖ సభ్యులు ఇటీవల సమావేశమై పంచసూత్ర పథకాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా వచ్చిన శాసన సభ్యులు డాక్టర్ యమ్. చక్రధర్‌రావు మాట్లాడుతూ ముల్కీనిబంధనలను ఎట్టి కత్తిరింపులు లేకుండా వెంటనే అమలుపరచాలని ఉద్ఘాటించారు.

శ్రీ కె. కోటిరెడ్డి, శ్రీ దత్తాత్రేయ, శ్రీ దేశికాచారి, శ్రీ డి. వసంతరావు, స్టూడెంట్ ఇనస్పెక్టర్ శ్రీ యూసుఫ్ అలీ, శ్రీ భీమ్‌రావు పంచసూత్ర పథకంవల్ల తెలంగాణా వారికి వాటిల్లే నష్టాలను వివరిస్తూ ప్రసంగాలు చేసారు.

పెద్దపల్లి

ఈనెల 8వ తేదీన 144వ సెక్షన్‌ను ఉల్లంఘించిన 21 మంది విద్యార్థులను పోలీసులు అరెస్టుచేసారు. అంతకుపూర్వం ఈవిద్యార్థులు ప్రధాని పంచసూత్ర పథకాన్ని ఖండిస్తూ నినాదాలు చేసారు.

కరీంనగర్

నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల సంఘం కరీంనగర్ తాలూకా శాఖ సభ్యులు ఇటీవల సంఘం అధ్యక్షులు శ్రీ వి ప్రభాకర్‌రావు అధ్యక్షతన సమావేశమయ్యారు

సమావేశంలో పంచసూత్ర పథకాన్ని వ్యతిరేకిస్తూ ఒక తీర్మానం ఆమోదించారు.

ఒక్క ప్రత్యేక రాష్ట్రంలోనే తెలంగాణా వారికి న్యాయం జరుగుతుంది కనుక వెంటనే రాష్ట్రాన్ని విభజించవలసిందిగా వారు ప్రధానిని కోరారు.

నిజామాబాద్ జిలాపరిషత్ అధ్యక్షుని వ్యాఖ్య

ముల్కీ నిబంధనలను 1956 నుండి అమలు జరిపే పథంలో పంచసూత్ర పథకాన్ని అంగీకరించివచ్చనే అభిప్రాయాన్ని నిజామాబాద్‌జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ కె ఆర్. రాజారెడ్డి తప్పు పత్రికా ప్రకటనలో వెల్లడించారు.

పోచంపాడు ఉద్యోగుల తీర్మానం

పోచంపాడు గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగులు ఇటీవల సమావేశమై సుప్రీమ్ కోర్టు తీర్పు ననుసరించి ముల్కీ నిబంధనలను వెంటనే అమలు పరచాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. పంచసూత్ర పథకాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఒక తీర్మానం ఆమోదించారు. వీరందరూ ఒకరోజు నాన్ - ముల్కీ ఉద్యోగులకు సహాయ నిరాకరణ చేశారు.

సిద్దిపేటలో రిలే నిరాహార దీక్షలు

పంచసూత్ర పథకాన్ని వ్యతిరేకిస్తూ, ముల్కీ నిబంధనలను పూర్తిగా అమలు పరచాలని సిద్దిపేట విద్యార్థులు రిలే నిరాహారదీక్షలను ప్రారంభించారు. వీటిలో భాగంగా బి. రాజేంద్రకుమార్, డి.యాదీలాల్ నిన్నటిరోజు దీక్షను ప్రారంభించారు.

శాసన సభ్యుడు యస్. రామచంద్రారెడ్డి ఘెరావ్

ఈ నెల 10 వ తేదీన సిద్దిపేటలో దొమ్మాపేట శాసన సభ్యుడు శ్రీ యస్. రామచంద్రారెడ్డిని విద్యార్థులు ఘెరావ్ చేశారు.

విధాన సభ సభ్యత్వానికి రాజీనామా చేసి ప్రత్యేక రాష్ట్ర సాధనకు ఉద్యమం సాగించవలసిందిగా ఆయనను వారు ఒత్తిడి చేశారు.

ఆ సమయంలో ఆయన ముల్కీ నిబంధనలు 1956 నుండి అమలు జరగాలని విధాన సభలో వాదిస్తానని, తెలంగాణా ప్రజలకు అన్యాయం జరిగే పక్షంలో విధాన సభ సభ్యత్వానికి రాజీనామా యివ్వడానికి వెనుకాడబోనని హామీ యిచ్చారు.

చిన్న కోడూరులో రిలే నిరాహార దీక్షలు

దేశంలో అత్యున్నత న్యాయం స్థానం యిచ్చిన తీర్పు ననుసరించి ముల్కీ నిబంధనలను వెంటనే అమలు జరుపాలని కోరుతూ నిన్నటి రోజు కె. యాదవరెడ్డి, ఆర్. సుధాకర్‌రెడ్డి రిలే నిరాహార దీక్షను ప్రారంభించారు.

వెల్దుర్తి పంచాయతి తీర్మానం

వెల్దుర్తి, డిసెంబర్ 12

ఈనెల 8న వెల్దుర్తి పంచాయతి అత్యవసర సమావేశం జరిపి పంచసూత్ర పథకాన్ని తిరస్కరించారు. తెలంగాణాకుచెందిన మంత్రులు తమ పదవులను సురక్షితమ చేసుకోవాలనే కోరికతో ప్రజా వ్యతిరేక నిర్ణయము నేకారని, అందువల్ల తెలంగాణా మంత్రులు తమ పదవులకు రాజీనామాచేయాలని తెలంగాణా శాసనసభ్యులు న్యాయమైన కోర్కెల సాధనకై పోరాటం సాగించాలని కోరారు.

కల్వకుర్తి విద్యార్థుల నిరాహార దీక్ష

కల్వకుర్తి, డిసెంబర్ 13

కల్వకుర్తిలో ప్రధాని పంచసూత్ర పథకమును వ్యతిరేకిస్తూ- ముల్కీరూల్స్‌ను తెలంగాణాలో పూర్తిగా అమలు జరపాలి లేదా ప్రత్యేకరాష్ట్రము ఏర్పాటుచేయాలని కోరుతూ ఈప్రాంతతెలిపిన విద్యార్థులు "నిరాహారదీక్ష"ను ఈనెల 9వ తేదీన ప్రారంభించారు.

బి. విజయంజర్, బి. ఆంజనేయులు, సి. శ్రీనివాసులు, ఎం.సత్యం, వై.వెంకట్ రెడ్డి, బి. ఆంజనేయులు సి. జీవనమూర్తి, ఈశ్వర్‌సింగ్, విజయభాస్కర్, జి.నిరంజన్ సి. జంగయ్య.

వేములవాడ, సిరిసిల్ల పాఠశాలల బహిష్కరణ

(ఆంధ్రభూమి విలేకరి)

ఈనెల 8వతేదీన పాఠశాలలు తిరిగి తెరచినప్పటికి వేములవాడ ఉన్నతపాఠశాల విద్యార్థులెవరూ తరగతులకు హాజరుకావడంలేదు వంతులవారీ నిరాహారదీక్షలు కొనసాగుతున్నాయి. దేవాలయం కెదురుగా నిరాహారదీక్షల శిబిరం ఉండటం మూలాన ఇది ప్రసిద్ధ యాత్ర స్థలమైనందున అనునిత్యం ఈ క్షేత్రాన్ని సందర్శించువచ్చే పండలాది యాత్రీకులను ఆకర్షిస్తుంది.

పంచసూత్రపథకంవలన తెలంగాణా వారికి చేకూరేనష్టంగూర్చి విద్యార్థులు వారికి వివరిస్తున్నారు.

సిరిసిల్ల జూనియర్‌కాలేజి విద్యార్థులు, ఉన్నతపాఠశాల విద్యార్థినులు, స్థానిక ప్రాథమిక పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు కూడా పాఠశాలలను బహిష్కరించారు.

నిరవధిక నిరాహారదీక్షలు, వంతులవారీ నిరాహారదీక్షలు ఇక్కడ కూడా కొనసాగుతున్నాయి.

మధ్యప్రదేశ్ అసెంబ్లీ నుండి ప్రతిపక్ష సభ్యుల వాకౌట్

భోపాల్, డిసెంబర్ 13
(యు. ఎన్. ఐ)

జార్ఖండ్ పోలీసు కాల్పులపై న్యాయ విచారణ జరిపించడానికి ముఖ్యమంత్రి తన అనుమతిని వ్యక్తం చేయడం దానికి సిద్ధమనగా మధ్యప్రదేశ్ విధానసభ నుండి కమ్యూనిస్టు, సోషలిస్టు సభ్యులు వాకౌట్ చేసారు.

ఈ సందర్భంలో శ్రీ సేఠీ మాట్లాడుతూ కాల్పులపై మేజిస్ట్రీరియల్ దర్యాప్తునకు ప్రభుత్వం ఆదేశించిందని పేర్కొంటూ దర్యాప్తు జరిపించడానికి మరో జిల్లాకు చెందిన కలెక్టర్‌ను కోరడంలో అభ్యంతరమేమీ లేదని అన్నారు.

అంతకు పూర్వం విధానసభలో కమ్యూనిస్టు పార్టీ నాయకుడుగా వ్యవహరిస్తున్న శ్రీ హామిదాఖాన్ మరోజిల్లాకు చెందిన కలెక్టర్‌ను దర్యాప్తు చేయడానికి నియోగించడంపై అభ్యంతరం తెలిపారు. ఈ విషయంలో ఆయనకు జనసంఘ్, సోషలిస్టు సభ్యులు తమ మద్దతు ప్రకటించారు.

హింసావాదంపై అలీన దేశాల తీర్మానానికి సమితిలో విజయం

ఐక్యరాజ్యసమితి, డిసెంబర్ 13
(పి.టి.ఐ)

హింసావాదం సమస్యపై సభ్యత్వదేశాల అభిప్రాయాల పరిశీలనకు ఒక అడ్‌హాక్ కమిటీని నెలకొల్పాలని అలీనదేశాలు ఐక్యరాజ్యసమితి న్యాయశాస్త్ర వ్యవహారాల సంఘం సమావేశంలో ప్రతిపాదించిన తీర్మానం 76-34వోట్ల తేడాతో నెగ్గింది. పశ్చిమ రాజ్యాలు ఈ తీర్మానాన్ని వ్యతిరేకించాయి. 16 దేశాలు తటస్థంగా ఉన్నాయి.

అలీనదేశాల తీర్మానం నెగ్గటం ముఖ్యంగా అమెరికాకు పరాజయమని పరిశీలకులు భావిస్తున్నారు. అమెరికా కూడా ఈ విషయంలో ఒక తీర్మానాన్ని రూపొందించి దానికెంతో ప్రాముఖ్యత నిచ్చింది.

టెర్రరిజాన్ని నిరోధించేందుకు చర్యలు గరించిన నియమావళిని రూపొందించే అధికారాలతో వచ్చే ఏడాది ఒక అంతర్జాతీయ సమావేశాన్ని ఏర్పాటుచేయాలనేది అమెరికా తీర్మానంలో ముఖ్యాంశం. గతసెప్టెంబర్‌లో సమితి జనరల్ అసెంబ్లీలో చేసిన ప్రసంగంలో అమెరికా విదేశాంగమంత్రి రోజర్స్ ఈ విషయాన్ని సూచించారు కూడా. ఈ తీర్మానానికి మద్దతుకోసం అమెరికా తీవ్రంగా ప్రచారం చేసింది. అయితే ఈ తీర్మానాన్నికూడా జనరల్ అసెంబ్లీ ఆమోదిస్తుందని భావిస్తున్నారు.

రాష్ట్రంలో 9421 గ్రామాలకు విద్యుచ్ఛక్తిసరఫరా సౌకర్యం

న్యూఢిల్లీ, డిసెంబర్ 13

1972, సెప్టెంబరు 30వ తేదీనాటికి ఆంధ్రప్రదేశ్‌లో 9421 గ్రామాలకూ, పశ్చిమ బెంగాలులో 4234 గ్రామాలకూ విద్యుచ్ఛక్తి సౌకర్యం కల్పించారు. అతేదీనాటికి ఆంధ్రప్రదేశ్ 2,21,308 గొట్టపు బావులకు, పంపులకూ, పశ్చిమ బెంగాలులో 1613 గొట్టపు బావులు, పంపులకూ విద్యుచ్ఛక్తి సౌకర్యం కల్పించారు. లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖితంగాసమాధానం ఇస్తూ కేంద్ర ప్రభుత్వ నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖ ఉపమంత్రి శ్రీ బి.ఎన్. కుకిల్ తెలియచేశారు.

సమితి ఆధ్వర్యాన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు నిర్ణయం

ఐక్యరాజ్యసమితి, డిసెంబర్ 13 (ఎ.పి)

ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యాన విశ్వవిద్యాలయం ఏర్పాటునకు జనరల్‌అసెంబ్లీ సమ్మతించినది.

ప్రపంచమంతటా ఈ విశ్వవిద్యాలయం కేంద్రాలు ఏర్పాటుచేస్తారు. ప్రతిఖండంలోను కనీసం ఒక కేంద్రాన్నైనా ఏర్పాటు చేస్తారని ప్రతినిధులు ఆశాభావం వెలిబుచ్చారు.

పోస్టుగ్రాడ్యుయేటు కోర్సులు, వివిధ సంస్కృతుల మధ్య సహజీవనం, వివిధ దేశాలమధ్య సంబంధాలు, మానవహక్కులు మున్నగు రంగాలలో పరిశోధన ఈ కేంద్రాలలో నిర్వహిస్తారు.

నీలోఫర్ ఆస్పత్రి వైద్యాధికారుల పాక్షిక సమ్మె

హైదరాబాదు, డిసెంబర్ 13

నీలోఫర్ ఆస్పత్రిలోని తెలంగాణా సివిల్ సర్జన్లు, అసిస్టెంట్ సివిల్ సర్జన్లు నిన్న ఉదయం 11 గంటలనుండి పని నిలిపివేసి ప్రధాని పంచసూత్ర పథకానికి నిరసనగాపాక్షికంగా సమ్మెజరిపారు.

ముల్కీ రూల్స్‌ను వెనుకటితేదీనుండి ఖచ్చితంగా అమలుజరపాలని కోరుతూ వారు ఒక తీర్మానం ఆమోదించారు.

బంగ్లాదేశ్-ఈజిప్టు మధ్య రెండు రోజులలో వాణిజ్య ఒప్పందం

ఢాకా, డిసెంబర్ 13 (యు.ఎన్.ఐ)

బంగ్లాదేశ్-ఈజిప్టుమధ్య తొలి వాణిజ్య ఒప్పందంపై ఈనెల 15వ తేదీ ఇక్కడ సంతకాలు జరుగుతాయని భావిస్తున్నారు. ఈజిప్టు వాణిజ్య ప్రతినిధివర్గం మొన్న ఇక్కడకు వచ్చినది.

పాకిస్తాన్ వాదనపై సమితిలో భారత ప్రతినిధి ఖండన

ఐక్యరాజ్యసమితి, డిసెంబర్ 13
(పి.టి.ఐ)

"భారతదేశం దురాక్రమణను మానుకున్నపుడే పాకిస్తాన్‌లో రాజకీయ, పౌరహక్కులను పునర్ వ్యవస్థీకరించడం సాధ్యమన్న" పాకిస్తాన్ వాదనను భారత దేశం ఖండించింది.

రాజకీయ, పౌరహక్కులతోనహా అంతర్జాతీయ ఒప్పందాల ధృవీకరణకు సంబంధించి, నిన్న సమితి సాంఘిక, మానవతా వ్యవహారాల సంఘం సమావేశంలో జరిగిన చర్చ సందర్భంలో భారతదేశం పై విధముగా పేర్కొన్నది.

అయితే పాకిస్తాన్ ఈ ఆరోపణను సిమ్లా ఒప్పందానికి పూర్వం చేసింది.

"పాకిస్తాన్ ఆరోపణ గనుక గతఏడాది భారత ఉప ఖండంలో జరిగిన సంఘటనలకు సంబంధించినదయితే, అప్పటి సంఘర్షణలకు దారితీసిన సంఘటనల గురించి, ఆ తరువాత భద్రతామండలిలో చర్చల వరకు వెళ్ళిన పరిణామాల గురించి ప్రపంచ దేశాలకు అంతా తెలుసు"అని భారత ప్రతినిధి శ్రీ వి.వి.రాజు అన్నారు.

"ఆ తరువాత సమస్యలను పరస్పర చర్చల ద్వారా పరిష్కరించుకోవడానికి ఉభయదేశాలు అంగీకరించాయి. ఈ విషయంలో సాధించిన అభివృద్ధి అందరికీ తెలిసినదే"అని ఆయన అన్నారు.

తుని రైల్వేక్యాబిన్‌కు నిప్పంటించే యత్నం

హైదరాబాద్, డిసెంబర్ 18
(యు.ఎన్.ఐ)

40 మంది విద్యార్థుల గుంపు నేడు తుని రైల్వే స్టేషన్ క్యాబిన్‌కు నిప్పంటించడానికి ప్రయత్నించారని అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఉదయం విద్యార్థులు క్యాబిన్‌లో ప్రవేశించి క్యాబిన్‌మన్‌ను బయటికి లాగివేసి క్యాబిన్‌కు పెట్రోలు పోసి నిప్పు అంటించారు. వెంటనే పోలీసులు జోక్యం కలిగించుకొని నిప్పును ఆర్పివేశారు.

తెక్కలి, నందిగామ, విజయవాడ, గుంటూరులలో ఆంధ్ర జెండాలు ఆవిష్కరించ ప్రయత్నించిన కొంతమందిని అరెస్టు చేశారు.



ఇండియా టొబాకో కంపెనీ లిమిటెడ్ వారు తయారు చేసిన నాణ్యతగల వస్తువు.



10వ సంయుక్త వారం

ప్రజా నాయకుడు

ఐసంత్ - హైదరాబాద్
రోజూ 3 ఆటలు: 2.30 6.00 9.30
నటరాజ్ మోతీమహల్
మహబూబ్‌నగర్ నంగారెడ్డి

రహత్
నేడే చూడండి
ఉదయం 10-30 గంటలకు
మొదటిసారి ఉదయం ఆటలు
భలేరంగడు
తా:- పి. నాగేశ్వరరావు, వాణిశ్రీ, విజయలలిత, నాగభూషణం, గుమ్మడి, సత్యనారాయణ, పద్మనాభం

18 వ సంయుక్త వారం
రామకృష్ణ ఎన్.ఎ.టి కంబైన్స్:
కులగౌరవం

జగత్ రామేశ్వర్
సైదాబాద్ పిర్జాలగూడ
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30
రేపటి నుండి: బాలాజి-ముషీరాబాద్

కబుర్
నేడే చూడండి
ఉదయం 11-30 గంటలకు
పాండవవనవాసం
తా: ఎన్. టి. రామారావు, సావిత్రి, ఎస్. వి. రంగారావు, గుమ్మడి, పద్మనాభం, ఎల్. విజయలక్ష్మి

Prabhat
రోజూ ఉదయం 11-30 గంటలకు
14, 15, 16, 17 తేదీలలో
రాజమహల్
(తెలుగు)
కృష్ణ, విజయలలిత, కృష్ణంరాజు, జ్యోతిలక్ష్మి

9వ సంయుక్తవారం
మనోజ్ కుమార్స్
షోర్
(ఈస్టుమన్‌కలర్)
సంగీతం:
లక్ష్మీకాంత్ ప్యారేలాల్
8-00, 6-15, 9-30
రామకృష్ణా
70 ఎమ్.ఎమ్.

నేడే చూడండి! నేడే చూడండి!!



ప్రభాత్ రీగల్ అప్పర
హైదరాబాద్ బైదరాబాద్ బాల్‌దర్వాజ
ఆటలు : 2-30, 6-15, 9-30
అంజలి-సికిందరాబాద్
ఆటలు : 2-30, 6-00, 9-03
కాకతీయ-వరంగల్ అంబే-ఖమ్మం
అల్లాడ్ విల్సన్ రిలీజ్

విజయవంతమైన 4వ సంయుక్తవారం
రోజు 3 ఆటలు: 2-30, 6-15, 9-30
క్రిక్కిరిసిన ప్రేక్షకులతో విస్మయాత్మక సాంఘిక చిత్రం
నేడే ముందుగా మీ సీట్లను రిజర్వుచేసుకోండి

వెంకటేశ చిత్రాణి
ఎంఎర్ కండిషన్డ్, హైదరాబాద్ సికిందరాబాద్
నవీన్ రాఘవమహల్ అశోక్
వరంగల్ ఖమ్మం నిజామాబాద్

అడ్వాన్స్‌బుకింగ్
"వెంకటేశ"లో రోజూ ఉ॥ 11 గంటల నుండి మ॥ 1 గంట వరకు మరల సా॥ 4 గంటల నుండి 8 గంటల వరకు పై తరగతికి కలదు.
"చిత్రాణి"లో ఆటల సమయంలో కలదు.

సుధ-శాలిబండ
నేడే చూడండి
ఉదయం 11-30 గం.
రాజమహల్
తా॥ కృష్ణ, విజయలలిత, కృష్ణంరాజు జ్యోతిలక్ష్మి
తదుపరి:
మా నాన్న నిర్దోషి

అపుర-లాల్‌దర్వాజ
నేడే చూడండి
ఉదయం 11-30 గంటలకు
అగ్నిపరీక్ష
తా:- కృష్ణ, విజయనిర్మల, గుమ్మడి, నాగభూషణం, పద్మనాభం, రాజబాబు

కమల్-హైదరాబాద్
నేడే చూడండి
ఉదయం 11-15 గంటలకు
సుమంగళి
తా: ఏ. నాగేశ్వరరావు, సావిత్రి, జయంతి, శోభన్‌బాబు, గుమ్మడి, జగ్గయ్య

సుదర్శన్
ఎయిర్ కండిషన్డ్
ప్రప్రథమంగా ఉదయం ఆటలు
నేడు ఉదయం 11-15 గంటలకు
"మనసు మాంగల్యం"
(నరిక్రొత్త ప్రింటు) (తెలుగు)
తా॥ నాగేశ్వరరావు, జమున, గుమ్మడి అంజలీదేవి
స్త్రీలకు పరిమిత ప్రత్యేక సౌకర్యంకలదు
60 పైసలు
తదుపరి మార్పు:
తెనాలి రామకృష్ణ

37వ సంయుక్త వారం



రోజూ 3 ఆటలు: 2-30, 6-15, 9-40
సుదర్శన్
హనుమాన్-మహబూబ్‌నగర్
తదుపరి మార్పు: రమేష్-బోడన్

మరి ఐదేళ్ళలోగా దక్షిణ ప్రాంతంలోని అంతర్ రాష్ట్రబస్సురూట్లు జాతీయం

రవాణాశాఖ మంత్రుల సమావేశంలో నిర్ణయం

కోయంబత్తూరు, డిసెంబర్ 18 (యు. ఎన్. ఐ)

దక్షిణ రాష్ట్రాల రవాణాశాఖమంత్రులు నిన్న ఇక్కడి తొలిసారిగా సమావేశమై ఈ ప్రాంతంలోని అంతర్‌రాష్ట్రీయ బస్సు రూట్లను మరి మూడేళ్ళలోగా జాతీయం చేయాలని నిర్ణయించారు.

ప్రయాణీకులపైన, సరకు పైన వేసే పన్నులతో మోటారు వాహనాల పన్నును విలీనం చేయాలనికూడా ఆ సమావేశంలో నిర్ణయించారు.

తమిళనాడు రవాణాశాఖ మంత్రి రామచంద్రన్, కేరళమంత్రి గోవిందన్‌నాయర్, మైసూర్ మంత్రి అజిత్ సయీత్, ఆంధ్రప్రదేశ్ మంత్రి కె. ప్రభాకరరెడ్డి ఆ సమావేశంలో పాల్గొన్నారు

పదిలక్షలకు పైగా జనాభాకల నగరాలను మహానగరాలుగా పరిగణించి, రవాణా సౌకర్యాల పరిశీలక బృందాన్ని పార్సులు ప్రకారం వాటికి సౌకర్యాలు కల్పించవలసినదిగా కేంద్రాని. కోరాలని ఆ సమావేశంలో నిర్ణయించారు.

మోటారు వాహన చట్టాలు కొనుగోలుకుగాను తక్కువ వడ్డీపై రవాణా సంస్థలకు రుణ సహాయం చేయడానికి ప్రత్యేక నిధి రవాణానిధి ఏర్పాటు చేయాలని కేంద్రానికి ఆ సమావేశం విజ్ఞప్తి చేసింది.

విధాన, పరిపాలనా సంబంధమైన సమస్యలను ఎప్పటికప్పుడు సమీక్షించుకునేందుకు మిత్రం ఈ నాలుగు రాష్ట్రాల రవాణా విభాగ కమిషనర్లతో ఒక స్థాయీ సంఘాన్ని ఏర్పాటు చేయాలని కూడా ఆ సమావేశంలో నిర్ణయించారు.

బొంబాయిలో జర్మనీ విమానానికి కొద్దిలో తప్పిన ప్రమాదం

బొంబాయి, డిసెంబర్ 18 (పి.టి.ఐ)

తూర్పు జర్మనీకి వెళ్ళిన ఒక ఇల్యూషిన్ విమానం నేడిక్కడ "జుహు"విమానాశ్రయంలో పొరబాటున దిగింది.

ఈ విమానం, గత సెప్టెంబర్‌లో జుహు విమానాశ్రయంలో ప్రమాదానికి గురై, ఇంకా అక్కడే ఉన్న జపాన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానాన్ని ఢీకొన్నంత పని జరిగింది. అయితే పైలట్ మెలకువగా దీనిని ప్రక్కకు నడపడంతో ఆ ప్రమాదం తప్పిపోయింది.

ఈ విమానంలోని 19 మంది ప్రయాణికులలోగాని, ఎనిమిదిమంది సిబ్బందిలోగాని ఎవరూ గాయపడలేదు.

సాంకేతిక పరీక్షకోసం శాంతాక్రూజ్ విమానాశ్రయంలో దిగవలసి ఉన్న యీ విమానం దానిని తప్పిపోయి పొరపాటున జుహు విమానాశ్రయంలో దిగింది. దీని ముందర చక్రం రన్‌వే ప్రక్కన మట్టిలో కూరుకుపోయింది. అయితే దీనికి పాక్షికమే నీటిలోకి లేదనితెలిసింది. ఇదిబెర్లిన్ నుండి ఢాకాకు వెళుతోంది.

జపాన్ విమానం సెప్టెంబర్‌లో ఇక్కడ పొరపాటున దిగిన సందర్భంలో ప్రమాదానికి గురయినది.

కేంద్ర నాయకులకు మత్స్యపారిశ్రామికుల విజ్ఞాపన పత్రం

హైదరాబాద్, డిసెంబర్ 18

అగ్నికుల క్షత్రియ సంఘం అధ్యక్షులు గౌరవనీయులు అయిన శ్రీ వి.లక్ష్మణరావు నాయకత్వంలో ప్రదేశ్‌గంగపుత్రసంఘం అధ్యక్షులు శ్రీ ఎ. ఎం. మల్లయ్య వరంగల్‌జిల్లా గంగపుత్ర సంఘం అధ్యక్షులు శ్రీ కొమరయ్యతో కూడుకున్న ఆంధ్రప్రదేశ్ మత్స్య పారిశ్రామికుల ప్రతినిధివర్గం ఒకటి ఇటీవల ఢిల్లీవెళ్ళి ఇతర రాష్ట్రాలలోవలెనే ఆంధ్ర ప్రదేశ్‌లో కూడా మత్స్యపారిశ్రామికులకు ప్రత్యేక రిజర్వేషన్ ఇవ్వాలని కోరుతూ కేంద్రానికి విజ్ఞాపన పత్రం సమర్పించారు. ఆ విజ్ఞాపన పత్రం ప్రతులను రాష్ట్రపతి శ్రీ వి.వి.గిరికి, ప్రధానికి శ్రీ వై. బి. చవాన్‌కు, ఆర్థిక కమిషన్ చైర్మన్ శ్రీ బ్రహ్మానందరెడ్డికి, కేంద్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి శ్రీ నూరుల్‌హసన్‌కు పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ రాజ్ బహదుర్‌కు, పార్లమెంట్ సభ్యుడు శ్రీ ఎం. రామగోపాలరెడ్డికి అందజేశారు. వారంతా వీరి కోరికను సానుభూతితో పరిశీలించడానికి హామీ ఇచ్చారు.

భద్రాచలం తిరిగి గోదావరిజిల్లాకు మార్పు

(ఆంధ్రభూమి విలేకరి)
భద్రాచలం డిసెంబరు 18

భద్రాచలం సబ్ డివిజన్‌ను తిరిగి తూర్పు గోదావరి జిల్లాలో చేర్చాలని ప్రభుత్వాన్ని కోరుతూ దమ్మపేటలోజరిగిన అఖిల పక్ష సదస్సులో ఏకగ్రీవంగా తీర్మానించారు. డాక్టర్ వెంకట్రాదిరావు సమావేశానికి అధ్యక్షత వహించారు.

శాసన సభ్యుడు శ్రీ మట్టా రామచంద్రయ్య మాట్లాడుతూ త్వరలోనే యీ సబ్ డివిజన్‌ను తూర్పు గోదావరి జిల్లాకు తిరిగి చేర్చేందుకు ఏర్పాట్లు జరుగుతూ ఉన్నట్లు చెప్పినట్లు వెల్లడించారు.

శ్రీమతి వాణి రమణారావు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసారు.

సమత సాంస్కృతిక అకాడమీ సమావేశం

సికింద్రాబాద్, డిసెంబర్ 18

సమత సాంస్కృతిక అకాడమీ సమావేశం ఈనెల 10వతేదీన సికింద్రాబాద్ కలాసిగూడ ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో జరిగింది ఈ సమావేశానికి సమత రచయితల సంఘం (నరసం) అధ్యక్షులు శ్రీ ఎమ్. మహబూబ్ అధ్యక్షతవహించారు. న్యాయశాస్త్ర కళాశాల విద్యార్థి సంఘం అధ్యక్షులు శ్రీ డి.వి. గోవిందరావు మాట్లాడుతూ యువకులు తమ సామర్థ్యాన్ని పెంపొందించుకొని సమాజ శ్రేయస్సుకు తోడ్పాలని అన్నారు. శ్రీ మహబూబ్ నరసం ఉద్దేశాలను వివరించారు.

సికింద్రాబాద్‌లోని 'స్విమ్మింగ్‌హాల్' నిర్మాణం ముగిసిన దృష్ట్యాదాన్ని త్వరలో ప్రారంభించాలని, 'నాటకప్రదర్శన'శాల నిర్మాణం త్వరలో చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలను ఆమోదించారు.

శ్రీ పెంటయ్య శ్రీ ఆర్. కేశవరావు సమత సాంస్కృతిక అకాడమీ కార్యవర్గి శ్రీ ఎమ్. బాబురావు శ్రీ వి.కె. జనార్దన్, శ్రీ విన్సెంట్‌జోసెఫ్, శ్రీ జె.ఆర్. యజ్ఞి సమావేశంలో ప్రసంగించారు.

శ్రీ మధురి నర్సింహారావు కందన సమర్పణతో సమావేశం ముగిసింది.

మాచర్లలో నిరాహార దీక్షలు

(ఆంధ్రభూమి విలేకరి)
విజయపురి, డిసెంబరు 18

గుంటూరుజిల్లా మాచర్లలో తాలూకా ఆఫీసు ముందు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న 256 మంది విద్యార్థినులను శాసన సభ్యులు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాచర్ల పట్టణ సందర్శనమున ఆశిబిరము లోనికి వెళ్ళి వారిని అభినందించారు.

వారు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రమికాని కావాలి, లేక విభజనలు లేని ఆంధ్రప్రదేశ్ కాని కావాలని నినాదములు వ్రాసియున్న అట్టలను పట్టుకున్నారు. నిమంజరు 27 నుండి యీ రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నవి.

ముల్కీ నిబంధనలకు మున్సిపల్ టీచర్ల సంఘం వ్యతిరేకత

విజయవాడ, డిసెంబర్ 18 (పి.టి.ఐ.)

ప్రజాస్వామ్య, సోషలిస్టు సిద్ధాంతాలకు వ్యతిరేకమైన ముల్కీ నిబంధనలు రద్దు కావాలని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఉపాధ్యాయుల సంఘం కోరింది.

సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ సుంకర కృష్ణమూర్తి నేడొక ప్రకటన జేస్తూ రాష్ట్ర సమైక్యతకు ప్రధాని ప్రతిపాదించిన పంచసూత్ర పథకం ఏవిధంగానూ దోహదం చేయదనీ, అంతేకాక ఈసమస్యను మరింత తీవ్రతరం చేసి వేర్పాటు ధోరణులను మాత్రమే బలపరుస్తుందనీ అన్నారు.

రాష్ట్రంలో ప్రజలమధ్య భావసమైక్యతను, సామాజిక సమానత్వాన్ని సాధించటానికై ఆంధ్ర, తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలకు సచివాలయం, హైకోర్టు, రెవెన్యూబోర్డు, డైరెక్టరేటు ఆఫీసులను పంచాలనీ, ఉద్యోగాలు, విద్యాప్రకాశాల విషయంలో ప్రాంతీయకరణ విధానాన్ని రద్దు చేసి తమ ప్రాంతంకాని వేరే ప్రాంతాలలో ఉద్యోగాలలోఉన్న మైనారిటీల రక్షణకై ప్రాంతాలమధ్య బదిలీకి అవకాశాన్నికల్గించాలని ఆయన సూచించారు.

ప్రస్తుత సంక్షోభపరిస్థితిలో శాసనసభ, మంత్రివర్గం కొనసాగటంవల్ల ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలమధ్యవిభేదాలుమరింత హెచ్చిపోతాయని అందువల్ల వెంటనేశాసన సభను రద్దుచేసి రెండు సంవత్సరాలపాటు రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టాలనీ ఆయన సూచించారు.

రబ్బీకాలం నుండి ఆహారధాన్యాలటోకు వ్యాపారం స్వాధీనం

రాష్ట్ర ప్రభుత్వాలు సంసిద్ధంగా ఉన్నట్టు రాజ్యసభలో మంత్రి ఫక్రుద్దీన్ వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబర్ 18 (యు.ఎన్.ఐ)

రబ్బీ పంటకాలంనుండి ఆహారధాన్యాల టోకు వ్యాపారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించడానికి ముఖ్యమంత్రులు సంసిద్ధతను వ్యక్తం చేశారని నేడు రాజ్యసభలో వ్యవసాయ మంత్రి ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ తెలిపారు.

కృష్ణకాంత్ వేసిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఖరీఫ్ పంట నుండి ఆహారధాన్యాల టోకు వ్యాపారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే విషయమై కొంత వ్యతిరేకత కన్పించినదని రబ్బీ పంట నుండి ఆహార ధాన్యాల టోకు వ్యాపారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టుతాయని మంత్రి తెలిపారు.

కల్యాణ్‌రాయ్, డాక్టర్ ఆర్. కె. చక్రవర్తి, పి. కె. ముత్తీ వేసిన ప్రశ్నకు ఇచ్చిన సమాధానంలో ఫక్రుద్దీన్ అలీ అహ్మద్, ప్రజలకు జీవితావసర సరుకులను సరఫరా చేయడానికై రాష్ట్ర ఆహార కార్పొరేషన్‌లను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం త్వరలో నిర్ణయాన్ని తీసుకొనగలదని అన్నారు.

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం రాష్ట్ర ఆహార కార్పొరేషన్ ఏర్పాటుకై చేసిన ప్రతిపాదనమీద నిర్ణయం తీసుకొనడానికి కేంద్ర ప్రభుత్వానికి ఎంతకాలం పడుతుందని కొందరు సభ్యులు అడిగారు. ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, గుజరాత్, బీహార్, తమిళనాడు ప్రభుత్వాలు కూడా ఇట్టి ప్రతిపాదనలు చేశాయని ప్రభుత్వం ఈ సందర్భంగా ఈ అన్ని అంశాలను పరిశీలించవలసి ఉంటుందని మంత్రి అన్నారు.

పప్పుదాన్యాలు, ఆవనూనె కొరతవల్ల పశ్చిమ బెంగాల్‌లో క్లిష్టపరిస్థితి ఏర్పడుతున్నదని సభ్యులు తెలుపగా కేంద్ర ప్రభుత్వం పరిస్థితిని ఎరిగే ఉన్నదని ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ అన్నారు. ఈసందర్భంగా ప్రభుత్వం కొన్ని నిర్ణయాలను తీసుకున్నదని త్వరలోనే ఆదేశాలను జారీ చేయగలదని తెలిపారు.

ప్రధాని పథకానికి గులామ్‌యాసీన్ సమర్థన

హైదరాబాద్, డిసెంబర్ 18

ముల్కీ-సమస్య పరిష్కారానికి ప్రధాని పంచసూత్ర పథకం అన్నివిధాలా ఆచరణ యోగ్యమైనదని తెలంగాణా ఆంధ్ర ప్రజల పక్షాన సమైక్యతకు దోహదం చేయగలదని విఖ్యాత కవి, రచయిత గులామ్ యాసీన్ ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

యువకులు, విద్యార్థులు రాష్ట్ర సమైక్యతకు భంగంకలిగించే చర్యలకు దిగరాదని సార్థక రాజకీయ వాదుల ఎత్తుగడలలో చిక్కుకొనరాదని ప్రధానిని, ముఖ్యమంత్రిని బలపరచాలని గులామ్‌యాసీన్ కోరారు.

వియత్నాంనుండి ఆస్ట్రేలియా సైనికుల ఉపసంహరణ

కాంబెర్రా, డిసెంబర్ 18 (ఎ.పి)

వియత్నాంలోని ఆస్ట్రేలియా సైనిక సహాయక బృందాన్ని మూడు వారాలలోగా ఉపసంహరిస్తున్నట్లు ఆస్ట్రేలియా ఉప ప్రధాని లాన్స్‌బెర్నార్ ప్రకటించారు.

ఈ బృందంలో సుమారు 140 మంది శిక్షకులు ఉన్నారు. వియత్నాం నుండి ఆస్ట్రేలియా సేనల ఉపసంహరణ పిలితా పూర్తవుతుంది.

నిజామాబాద్ ఆర్య సైనికుల సన్మాన కార్యక్రమం వాయిదా

నిజామాబాద్, డిసెంబర్ 18

నిజామాబాద్‌జిల్లాలోని ఆర్యసైనికులకు ఈనెల 10వ తేదీన శ్రీ ఆనందస్వామి సరస్వతిచే జరగవలసిన సన్మాన కార్యక్రమాన్ని స్వామి అస్వస్థత కారణంగా వాయిదా వేసినట్టు ఆర్యసమాజమువారు తమ పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

హైదరాబాద్ చేరిన వెంటనే రాజీనామాల ఆమోదానికై ఒత్తిడి

విజయవాడలో వ్యవసాయ మంత్రి కాకాని వెల్లడి

(ఆంధ్రభూమి విలేకరి)
విజయవాడ, డిసెంబర్ 18

ఈనెల 16వ తేదీనాటికి రాష్ట్రరాజధానికి తిరిగి చేరుకోగానే తమ రాజీనామాల ఆమోదానికి ఒత్తిడి తీసుకురాగలమని వ్యవసాయ మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం నిన్న ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ అన్నారు. ఈ విషయమై వెనుకంజ వేసే ప్రసక్తిలేదని ఆయన అన్నారు. ఆంధ్రప్రాంత పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు, జిల్లా పరిషత్‌ల చైర్మన్లు, ఇతర పౌరసంస్థల అధిపతులు ఈనెల 17న విజయవాడలో సమావేశమవుతారని ఆయన చెప్పారు.

పంచసూత్ర పథకం విషయంలో తాము గైకొన్న నిర్ణయానికి కట్టుబడి ఉంటామని, దీనిపై ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకునేందుకు పదవులకు రాజీనామా చేసిన మంత్రులు తమ తమ ప్రాంతాలలో పర్యటిస్తున్నారని ఆయన చెప్పారు.

ముల్కీ నిబంధనల సమస్యపై ఆంధ్ర ప్రజలలో ఆవేశాన్ని ఉపశమింపజేసేందుకు, తమ వైఖరిని వారికి వివరించేందుకు తాను గుంటూరు కృష్ణా జిల్లాలలో పర్యటించగలనని శ్రీ కాకాని నిన్న ఇక్కడ చెప్పారు

నిన్న ఇక్కడ ఆయన శాసనసభ్యులను, ఆంధ్ర మహాసభ నాయకులను విద్యార్థులు, ఇతర వర్గాల ప్రతినిధులను కలుసుకుని చర్చలు జరిపారు. అధికారులతో కూడా ఆయన చర్చలు జరిపారు. శాంతియుతంగా ఉండాలని, హింసాత్మక చర్యలకు పాల్పడరాదని ఆయన ప్రజలను కోరారు.

పంచసూత్ర పథకానికి వ్యతిరేకత

ఆంధ్రప్రదేశ్ కురుమ సంఘం కె. భద్రప్ప అధ్యక్షతన సమావేశమై ప్రధాని పంచసూత్ర పథకాన్ని వ్యతిరేకించడానికి నిర్ణయించినది. రాష్ట్ర విభజనే ముల్కీ సమస్యకు పరిష్కారమని ఈ సంఘం అభిప్రాయపడినది.

దౌర్జన్యచర్యలుకూడదని ప్రజలను కోరనున్నట్టు మంత్రి బసిరెడ్డి ప్రకటన

కర్నూల్, డిసెంబర్ 13

కాంగ్రెస్ అధ్యక్షునికి రాజీనామాపత్రాలను అందచేసిన తొమ్మిదిమంది ఆంధ్ర మంత్రులను సాధారణ కాంగ్రెస్ వాదులుగా ప్రజలలోకి వెళ్ళి దౌర్జన్య చర్యలకు దిగరాదని, సామరస్యాన్ని పెంపొందించడానికి ప్రశాంతంగా వ్యవహరించుతూనే ఆంధ్రుల హక్కులను కాపాడటానికి కృషి చేయాలని కోరగలరని రాష్ట్ర న్యాయశాఖమంత్రి పి. జనా. రెడ్డి నిన్న ఉదయం ఇక్కడ పత్రికా ప్రతినిధులకు తెలిపారు.

విజయవాడలో ఈనెల 17వ తేదీన జరుగనున్న ఆంధ్ర శాసన సభ్యుల సమావేశంలో ఈ తొమ్మిదిమంది మంత్రులు ప్రసంగించుతారని ఆయన చెప్పారు.

బసిరెడ్డి, మార్కెటింగ్ శాఖ మంత్రి డి. మునిస్వామి ఇక్కడ కలెక్టరేట్‌వద్ద నిరశనదీక్షలో ఉన్న విద్యార్థులను ఇతరులను వెళ్ళి కలుసుకున్నారు. నిన్నటినుండి సమ్మె జరుపుతున్న సివిల్ అసిస్టెంట్ల సమావేశంలో వారిద్దరు ప్రసంగించారు.

విద్యార్థుల అలర్ల నిరోధానికి రాజకీయ నాయకుల సహకారం

కేంద్ర విద్యామంత్రి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబర్ 13 (పి.టి.ఐ)

యూనివర్శిటీలలో దౌర్జన్యాలు, అల్లర్లను అంతమొందించేందుకు సహకరించవలసిందిగా రాజకీయ నాయకులను కేంద్ర విద్యా మంత్రి ప్రొఫెసర్ నూరుల్ హసన్ అర్థిస్తున్నారు.

బెనారస్ హిందూ యూనివర్శిటీలో అల్లర్లపై ఉభయ సభలలోను చర్చకు వచ్చిన తీర్మానాలపై మాట్లాడుతూ ఆయన పై విధంగా అన్నారు.

ఇందుకోసం త్వరలోనే పార్లమెంటు సభ్యులను, విభిన్నవర్గాల నాయకులను సంప్రదించడానికి ఆయనఅంగీకరించారు.

బహిరంగ ప్రకటన

శ్రీ కె.ఎస్. రామశాస్త్రి మరియు అబ్దుల్ హకీలు 24-11-72 నుండి మావద్ద ఉద్యోగంనుండి విరమించుకున్నారు. వారి దార్లు మా తరఫున వారితో ఏ విధమైన లావాదేవీలు చేయకూడదు. ఎవరయిన చేసే యెడల అట్టి వారు తమ స్వంత బాధ్యతపైన చేయవలెను.

స్టేస్ ట్రైడ్ అండ్ రబ్బర్ ప్రాడక్ట్స్ లిమిటెడ్
సికిందరాబాద్

కావలెను

మా దవాఖానా ప్రచారము చేయు నిమిత్తము తెలుగు తెలిసి యొక్కువ కృషి చేయగలిగిన ఆదివారు కావలెను.

తలుసుకొను సమయము
సా॥ 6గం.నుండి 9-30 గం॥

అడ్రసు:
మోడ్రన్ క్లినిక్
(స్పెషలిస్టు-దీర్ఘవ్యాధులు అండ్ ఫ్యామిలీ ప్లానింగ్)
హబీబ్‌నగర్ లారాస్తా (నాంపల్లి)
హైదరాబాద్ ఫోన్ నెం॥ 58087

(R-6249)

ఫుడ్‌కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
టెండరు ప్రకటన
బియ్యం తవుడు అమ్మకం

నల్లగొండజిల్లా, మిర్యాలగూడా మోతరస్ రైస్‌మిల్‌లో కాంట్రాక్టు గడువులో ఉత్పత్తిచేయబడే బియ్యం తవుడును అంగీకరించిన తేదీనుండి 6నెలలు కాలం కానుటకు ఒప్పందమును కుదుర్చుకొనుటకై అభిలాషగల కొనుగోలుదార్లనుండి సీలు చేయబడిన టెండర్లు కోరబడుతున్నవి.

షరతులు మరియు అమ్మకపు నిబంధనలతో టెండరుఫారాలు రు. 15/- లను (పదిహేను రూపాయిలు మాత్రమే) సీనియర్ రీజినల్ మేనేజర్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, ఎసిగార్డు, హైదరాబాద్-500004, వారిపేట కొక్కంగా గాని, క్రాస్ ఇండియన్‌పోస్టలు ఆర్డరుగా గాని చెల్లించి, సీనియర్ రీజినల్ మేనేజరు ఫుడ్‌కార్పొరేషన్ ఆఫ్‌ఇండియా, 10-2-2 ఎసిగార్డు, హైదరాబాద్-500004 వారి కార్యాలయమునుండి పనిచేయు రోజుల్లో ఉదయం 10-30 నుండి 15-00 గంటల వరకు పొందవచ్చును. టెండరుఫారాలు 26-12-72 తేదీ 15-00 గంటలతర్వాత అమ్మబడవు.

సక్రమముగా పూరిచేసిన సీలుటెండర్లు సీనియర్ రీజినల్ మేనేజరు, ఫుడ్‌కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, 10-2-2 ఎసిగార్డు హైదరాబాద్-500004వారికి 27-12-72 తేదీ మధ్యాహ్నం 3-00 గంటల్లోగా చేరవచ్చును. టెండర్లు అదేరోజున 15-30 గంటలకు హాజరయే టెండరుదార్ల సమక్షంలో తెరవబడును

సీనియర్ రీజినల్ మేనేజరు

విశాఖపట్నం పోర్టు ట్రస్ట్
టెండరు ప్రకటన నం. ఎస్ 8/అ5-560/70-71

తేదీ: 6-12-72

దిగువ తెల్పిన స్టోర్స్‌ను విశాఖపట్నం పోర్టుట్రస్టుకు సరఫరా చేయుటకు దిగువ సంతకం చేసినవారిచే సీలువేయబడిన టెండర్లు 12-1-1973 తేదీ మధ్యాహ్నం 12-00 గంటల వరకు తీసుకొనబడును.

11 కెవి ఎ డీసెలు డ్రివెన్ జనరేటింగ్ సెట్స్-2 నం

అంచనా విలువ : రు. 77,500/- (షుమారుగా)

టెండరు డాక్యుమెంట్లు, ఎస్. ఎ. అంజ్ సి.ఎ.ఓ. విశాఖపట్నం పోర్టు ట్రస్ట్, విశాఖపట్నం-1 వారికి ఎట్టి పరిస్థితిలోనూ వాపసు ఇవ్వబడని రు. 10/- (పది రూపాయలు మాత్రమే) మనియార్డరు ద్వారాగాని లేదా కొక్కంగాగాని చెల్లించి దిగువ సంతకం చేసిన వారి నుండి 2-1-73 తేదీ వరకు పొందవచ్చును. పోస్టులు అర్హస్థ అంగీకరింపబడవు.

విశాఖపట్నం-1
తేదీ: 7-12-72

సం/-
కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్

సూర్యాపేట సమీపం చెరువులో బాలుని శవం

(ఆంధ్రభూమి విలేకరి)

సూర్యాపేట, డిసెంబర్ 18

ఇక్కడికి దగ్గరలో గల చౌదరి చెరువులో నిన్న పది సంవత్సరాల బాలుని శవం కనిపించింది.

పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

జమ్మికుంట విద్యార్థుల నిరాహార దీక్షలు

జమ్మికుంట, డిసెంబర్ 18

ముల్కీ నిబంధనల అమలులో జాప్యానికి నిరసనగా అబాది జమ్మికుంట విద్యార్థుల రిలే నిరాహార దీక్షలు జరుపుతున్నారు. వారి పేర్లు: ఎం. ఎ. హుస్సేన్ కె. విద్యాసాగర్, మహమ్మద్ మసూద్, దివాకర్.

1972, డిసెంబరు 15వ తేదీకి చెల్లించవలసిన అడ్వాన్సు పన్ను మీరు డిపాజిట్ చేశారా?

- డిసెంబరు 31వ తేదీ తర్వాత, అయినా మార్చి 31వ తేదీ అంతకు ముందు, తమ కాతా పూర్తి చేసుకోవాలనుకునేవారు, రెండవ వాయిదా మొత్తాన్ని 1972 డిసెంబరు 15లోగా డిపాజిట్ చేయాలి.
- డిసెంబరు 31వ తేదీ లేదా అంతకు ముందు తమ కాతాలు పూర్తి చేసుకునేవారు, మూడవ వాయిదా మొత్తాన్ని 1972 డిసెంబరు 15లోగా డిపాజిట్ చేయాలి.

అడ్వాన్సు పన్ను చెల్లించకపోతే ఆదాయం పన్ను చట్టం క్రింద జరిమానా. వడ్డీ విధించవలసి వస్తుంది.

చలాన్‌ల మీద మీ శాశ్వత ఖాతా సంఖ్య గుర్తించండి.

జారీ చేసిన వారు:
డైరెక్టరేట్ ఆఫ్ ఇన్‌స్పెక్షన్
(రిసర్చ్, స్టాటిస్టిక్స్ అండ్ పబ్లికేషన్)
న్యూ ఢిల్లీ.

dirp 72/494

మీకు పని చేయడము యిష్టము లేదు అనుకొనే రోజులు ఉంటాయి



అప్పుడు మీకు కావలసినది
వింకోలా-12

మీ ఆరోగ్యము మీరు పరిపూర్ణ రకపు పోషణము ఉపయోగపడుట మీకు నీర్సముగా ఉన్నట్లు ఉంటాయి. అస్తమానము అలసిపోతారు. నిరుత్సాహముగా ఉంటారు. అప్పుడు మీరు కాకుండా వింకోలా-12 మీ ఆకలిమీద పనిచేస్తుంది, ఆరోగ్యము మరియు గ్లిసరోఫాస్ఫేట్లు మీ నాడీలలో ఉత్సాహము కలుగ జేసి మీ నరములకు ఉత్తేజము కలిగించుతుంది, ఆకలిని అధికము చేస్తుంది, శక్తి ఉత్సాహములను తిరిగి కలిగించుతుంది మహత్తరమైనది.

కోలా రెండు సార్లు రోజువారీ తరువాత 2 టేబుల్ స్పూన్ల వింకోలా-12ను త్రాగండి, త్వరలోనే మీకు గుణము కలుగుతున్నట్లు గమనిస్తారు. మళ్లీ బాగా ఆకలి వేస్తున్నట్లు, తిరిగి ఆరోగ్యమును పొందుతున్నట్లు కనుగొంటారు. అస్తమానము ఉంటే అంతకు పోయినట్లు మీకు తెలుస్తుంది.

వింకోలా-12
పోషణ నిచ్చే
విటమిను-ఖనిజపు
టానిక్

స్టాండర్డ్ డ్రగ్స్ లిమిటెడ్

SDL/71 Tel

కలుషితాహారం తిన్నకారణంగా ఐదుగురి మృతి

అనంతపూర్, డిసెంబర్ 18 (యు.ఎన్.ఐ)

కలుషితాహారం సేవించిన కారణంగా ఇక్కడ ఐదుగురు మృతి చెందారని, మరో 18 మందిని ఆస్పత్రిలో చేర్చారని నేటి ఉదయం ఇక్కడకు అందిన వార్తలవల్ల తెలిసింది.

ఒక వివాహ సందర్భంగా జరిగిన విందు భోజనం అనంతరం అందులో పాల్గొన్న అనేక మంది వాంతులు, విరేచనాలకు గురైనట్లు తెలిసింది.

ముల్కీ సమస్యపై ప్రధాని పంచసూత్ర పథకంపట్ల నిరసనగా ప్రభుత్వ ఆస్పత్రి డాక్టర్లు సమ్మె చేస్తున్నందున వీరిని ఒక జూనియర్ కాలేజీలో తాత్కాలిక వైద్య శిబిరం ఏర్పాటు చేసి అక్కడ చేర్చారు.

ఈ శిబిరంలో ప్రభుత్వ, ప్రైవేటు డాక్టర్లు త్రాగింబళ్ళు కలుషితాహారం తుజించిన వారికి చికిత్స చేస్తున్నారు.

ఆదాయంపన్ను మదింపు కొత్త పథకం క్రింద అధికార కార్యక్రమం

హైదరాబాద్, డిసెంబర్ 18

ఆదాయంపన్ను శాఖవారు పన్ను చెల్లించే వారి సౌకర్యార్థం వివిధ ప్రాంతాలను సందర్శించి అక్కడికక్కడ మదింపుచేసే పద్ధతిలో భాగంగా ఈ దిగువ ప్రాంతాలను ఆయా తేదీలలో సందర్శించ బోతున్నట్లు తెల్పుతున్నారు.

ఈనెల 18, 19 తేదీలలో చార్‌కమాన్‌లోని 21-2-107 నంబర్‌కు సుఖీభవన్‌లోను, పీల్‌ఖానాలోని వైశ్యభవన్ లోను, 20వ తేదీనాడు చార్‌కమాన్ సుఖీభవన్‌లోను, నాంపల్లిలోని రామ్‌ప్రకాష్ పిట్టి ధర్మశాలలోను, 21వ తేదీనాడు హైదరాబాద్ పటేల్ మార్కెట్‌లోని 21-1-662 నంబర్‌కల హోల్‌సేల్ కటిపీస్ బట్టల వర్తకుల సంఘంలోను, నాంపల్లి వారి ప్రతాపపిట్టి ధర్మశాలలోను, 22, 23 తేదీలలో మళ్ళీ పటేల్ మార్కెట్‌లో కటిపీస్ వర్తకుల సంఘంలోను, హైదరాబాద్ కిషన్‌గంజ్‌లోని హైదరాబాద్ ఆయిల్స్, సీడ్స్ ఎక్స్ఛేంజి హాలులోను పన్ను చెల్లింపుదారుల సౌకర్యార్థం ఉంటారు.

యెడపలి సమితి సిబ్బంది సమావేశం

నిజామాబాద్, డిసెంబర్ 18

యెడపల్లి పంచాయతీసమితి సిబ్బంది ఇదివరం సమితి అధ్యక్షుడు శ్రీ రేణుకాదాస్ రావు అధ్యక్షతన సమావేశమై సమితి అధ్వర్యంలో జరుగుతున్న పనులను సమీక్షించారు.

సమావేశంలో విస్తరణాధికారి శ్రీ సి. కె. రెడ్డి మాట్లాడుతూ గ్రామాభివృద్ధి అధికారులు గ్రామసభలలో పాల్గొనాలని కోరారు.

సమితి వ్యవసాయ విస్తరణాధికారి శ్రీ జనార్దన్‌రెడ్డి సమితి ప్రాంతంలోని పంటల పరిస్థితిని వివరించారు.

వ్యాపార సరళి

ఉస్మాన్‌గంజ్ ధరలు

మెసర్స్ శ్రీ కె. జయప్రకాశ్‌రామ్ అండ్ కంపెనీ

13-12-1972

తెల్లజొన్నలు	128-00	130-00
కట్టి "	112-00	115-00
పచ్చ "	98-00	102-00
పసుపు	215-00	270-00
కందులు	160-00	170-00
ఎర్రకందులుచిన్నవి	140-00	148-00
పెసలు	270-00	288-00
మినుములు	225-00	235-00
శనగలు	160-00	162-00
ఉలవలు	95-00	100-00
బెల్లము	140-00	190-00
నల్లబెల్లం	100-00	102-00
తైదలు	96-00	100-00
మక్కజొన్నలు	82-00	85-00
మిర్చి	260-00	340-00
చింతపండు	150-00	190-00
ఎల్లిగడ్డ	60-00	80-00
ఉల్లిగడ్డ	65-00	83-00
గోధుమలు	113-00	140-00
కుసుమలు	150-00	163-00
నువ్వులు	800-00	860-00
కలాతి పలుకులు		
పెద్దవి	285-00	290-00
ఆముదాలు	180-00	184-00
పెద్ద కంది పప్పు	282-00	286-00
చిన్న కంది పప్పు	212-00	222-00
మినప పప్పు	260-00	298-00
పెసర పప్పు	282-00	290-00
శనగ పప్పు	170-00	175-00
నిరిశనగ పప్పు	195-00	200-00
ధనియాలు	170-00	188-00
ఇలాతికాయ	156-00	170-00
సొంబులు	165-00	175-00

ఆంధ్ర రాష్ట్ర సాధనకు కార్యాచరణ సంఘం కార్యక్రమం ప్రకటన

విజయవాడ, డిసెంబర్ 18 (పి.టి.ఐ)

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేసేందుకు జరుగుతున్న పోరాటాన్ని నడిపించేందుకు కేంద్ర కార్యాచరణసంఘాన్ని నిన్న ఇక్కడ ఏర్పాటు చేశారు.

కార్యాచరణ సంఘం నిన్న ఇక్కడ సమావేశమై భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందించింది.

కేంద్ర, రాష్ట్ర కార్యాలయాలన్నింటిపై ఆంధ్ర పతాకాలను ఆవిష్కరించాలనీ పికెటింగ్‌లు జరపాలని నిర్ణయించారు.

ఈనెల 15వ తేదీన మృతవీరుల స్మారక దినం, పొట్టి శ్రీరాములు స్మారకదినం కూడా జరపాలనీ ఈ సందర్భంగా ఊరేగింపులు జరపాలని నిర్ణయించారు.

1973 జనవరి ఒకటవతేదీనుండి పన్నుల నిరాకరణ, ప్రతిరోజు పదిగంటల నుండి పదకొండు గంటలవరకు రైలు, బస్సు సర్వీసులు నిలిపివేయాలని తీర్మానించారు.

ఆంధ్రప్రాంతంలోని అన్ని జిల్లాలూ తాలూకాలలోని కార్యాచరణ సమితిశాఖలు ఈ కార్యక్రమాన్ని పాటించాలని కార్యవర్గం విజ్ఞప్తి చేసింది. కేంద్ర కార్యాచరణ సమితిలో సభ్యత్వం కోసం పేర్లు పంపించవలసిందిగా కాలేజీ స్కూళ్ళు బార్ అసోసియేషన్లను వీరు కోరారు.

నేడు విజయవాడలో ఆంధ్ర ఎన్.జి.వోల కార్యవర్గ సమావేశం

హైదరాబాద్, డిసెంబర్ 18 (పి.టి.ఐ)

ముల్కీనిబంధనల సమస్యపై ఉత్పన్నమైన పరిస్థితిని పరిశీలించి తగిన నిర్ణయాలు తీసికొనేనిమిత్తం ఆంధ్రప్రదేశ్ ఎన్.జి.వోల సంఘం కార్యవర్గం ఈనెల 14న విజయవాడలో సమావేశమవుతుందని ఆ సంఘం ప్రధానకార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు.

ఆంధ్రుల ప్రయోజనాల రక్షణకోసం జరుగుతున్న పోరాటంలో పాల్గొంటున్న ఆంధ్ర ఉద్యోగుల సంఘాల ప్రతినిధుల ప్రత్యేక సమావేశం ఈనెల 15 విజయవాడలో సమావేశమవుతుందని ఆంధ్ర ఉద్యోగుల సంఘాల సంయుక్త మండలి ప్రకటించింది.

వేములవాడ సమితిలో రహదారుల నిర్మాణం

(ఆంధ్రభూమి విలేకరి)

వేములవాడ, డిసెంబర్ 13

కరువు నివారణ పథకం క్రింద రోడ్స్ బిల్డింగ్స్‌వారి మద్దుక్రింద 1.96 లక్షల వ్యయంతో దిగువ పేర్కొనిన రోడ్ల నిర్మాణము పూర్తైనట్లు వేములవాడ బ్లాక్ అసిస్టెంట్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ శ్రీ నాజీర్ అహమద్ తెలిపారు.

వేములవాడనుండిబోయిన్‌పల్లి,చుద్రారం నుండి చిర్లవంచ, పిడబ్ల్యు డి రోడ్డునుండి కొడు ముంజ పి. డబ్ల్యు. డి. రోడ్డునుండి రుద్రారం, వేములవాడ నుండి మల్లారం పంచాయతీ సమితి మద్దుక్రింద రు 44 వేల వ్యయంతో దిగువరోడ్లు నిర్మాణంపూర్తైనవి.

మూడెపల్లినుండినర్సింగాపూర్,వెంకటాపురం నుండి పోతురెడ్డిపల్లె, కొలనూరు నుండి బోనాల.

కారెగొన గ్రామంలో హరిజన దినోత్సవం

నిజామాబాద్ డిసెంబర్ 13

కారెగొన గ్రామంలో ఇటీవల హరిజన దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి యెడపల్లి సమితి అధ్యక్షులు శ్రీరేణుకాదాస్‌రావు అధ్యక్షత వహించారు. సమితి బి. డి. ఒ శ్రీ డి.ఆర్ గోపాలస్వామి హరిజనులు తమ పిల్లలను పరిశుభ్రంగా ఉంచాలని వారిని రోజూ పాఠశాలకు పంపించాలని అన్నారు.

ఆదర్శ వివాహం

హైదరాబాద్ డిసెంబర్ 13

ప్రభుత్వ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో హిందీ పండిట్‌గా పనిచేస్తున్న ఆంధ్రఉపాధ్యాయుడు శ్రీ ఎం. నారాయణ కూమారి అనూరాధను ఈనెల 10వ తేదీన ఇక్కడ గల అందుల సంక్షేమ కేంద్రంలో వివాహంచేసుకున్నారు. హిందీ వర్ణాంతర వివాహంకూడా. నారాయణ 'గౌడ' కులానికి అనూరాధ పద్మశాలికులానికి చెందినవారు.

శ్రీమతి దుర్గాబాయిదేశ్‌ముఖ్, శ్రీ చింతామణి దేశ్‌ముఖ్, రాష్ట్రసాంఘిక సంక్షేమ శాఖమంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు మున్నగు ప్రముఖులు వివాహానికి హాజరై వధూవరులకు తమ శుభాకాంక్షలు తెలియజేసారు.

ముల్కీపై వరంగల్ సభలో జనసంఘం తుది నిర్ణయం

హైదరాబాద్, డిసెంబర్ 13

రాష్ట్రజనసంఘ ప్రతినిధి సభ సమావేశం ఈ నెల 16,17 తేదీలలో వరంగల్‌లో జరుగుతుంది. 15వతేదీ మధ్యాహ్నం 3:30 గంటలకు వర్కింగ్ కమిటీ సమావేశమై తీర్మానాలు సిద్ధపరుస్తుంది. అఖిల భారత ప్రధాన కార్యదర్శి శ్రీ సుందర్ సింగ్ భండారీ మహాసభను ప్రారంభిస్తారు. పార్లమెంట్ సభ్యుడు శ్రీ జగన్నాథరావు జోషి 17వ తేదీన బహిరంగసభలో ప్రసంగిస్తారు.

ఈ సమావేశంలో ముల్కీ సమస్యతోసహా రాష్ట్ర విభజన సమస్యతోసహా జనసంఘ విధానానికి తుది రూపమిస్తారు. పార్టీ నాయకులు ఈమధ్య రాష్ట్రంలో స్వయంగా పర్యటించి తెలుసుకున్న సమాచారం ఆధారంగా ఈ నిర్ణయం తీసుకుంటారు.

ఈ ప్రతినిధి సభలో రాష్ట్ర కార్యవర్గం ఎన్నికకూడా జరుగుతుంది. ఈ లోపల మండల, జిల్లా కమిటీల ఎన్నికలు పూర్తి చేయాలని పార్టీ కార్యకర్తలకు ఆదేశించారు.

రామేశ్వరపల్లి హరిజన కాలనీ ప్రారంభోత్సవం

నిజామాబాద్, డిసెంబర్ 18

రామేశ్వరపల్లి గ్రామంలోని హరిజన కాలనీకి దోమకొండ పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ వి. గోపాల్‌రావు ఇటీవల ప్రారంభోత్సవం చేసారు.

హరిజన, యితర వెనుకబడిన తరగతుల సంక్షేమ పథకంక్రింద అమలుజరుగుతున్న కార్యక్రమాలను శ్రీ యస్. జె. హష్మి వివరించారు.

గ్రామ సర్పంచ్ శ్రీ రామిరెడ్డి వందన సమర్పణ చేశారు.

గురుమూర్తి నగర్‌లో రేషన్ దుకాణం

హైదరాబాద్, డిసెంబర్ 13

గురుమూర్తినగర్‌లో మంత్రి శ్రీ మానిక్‌రావు కోర్కెం ఫలితంగా 11వ తేదీ నుండి రేషన్ షాపు ప్రారంభమైనది. సెప్టెంబర్ నెలలో మంత్రికి ఆ ప్రాంత వాస్తవ్యులు మెమొరాండం సమర్పించి తమ వాడకు ఒక రేషన్‌దుకాణం, మంచినీటి సరఫరా ఏర్పాట్లు చేయాలని కోరారు.

మీఆరోగ్యానికి మంచి సలహా లభిస్తుంది!

పళని ఆర్.ఎమ్.కె. వెల్లస్వామి సిద్ధ వైద్యశాల 72 సంవత్సరాలు సేవచేయటలో దక్షిణ భారతదేశంలో సిద్ధ ఔషధాల్లో ప్రసిద్ధిగాంచినది.

మా ఔషధాలన్నీ "హెర్బ్స్"మూలికలతో కలిపిన "ముప్పూ" ఎంతటి దీర్ఘ వ్యాధులయినా అతి త్వరగా నయమగును.

నిత్య భోజనంలో లవణం ముప్పు. కనుక "ముప్పూ" మందులకు సమానంగా పనిచేస్తుంది. ఈ అనువమానమైన ఔషధం భగవత్ ప్రసాదం. దీనిని మహాముని శ్రీ ధన్వంతరి భగవాన్ ఇచ్చారు.

అన్ని రకాల వ్యాధులకు ఔషధాలు గలవు. అన్ని దీర్ఘవ్యాధులను పరీక్షించబడును.

సంప్రదించు దరుము: రు: 10/-

పళని సిద్ధ హకీమ్

ఆర్.ఎమ్.కె. శివసుబ్రహ్మణ్యం
ఆర్. బి. ఎమ్. పి.

1972 డిసెంబరు 6వ తేదీనుండి 15వ తేదీ వరకు
సీలం బాలయ్య బిల్డింగ్
బారుగుచెట్టి బజార్, సికిందరాబాద్‌లోను
16వ తేదీనుండి 20వ తేదీ వరకు
హోటల్ ద్వారక రాజ్‌భవన్‌రోడ్,
హైదరాబాద్‌లోను
డిసెంబరు 22 నుండి 30వ తేదీ వరకు
హోటల్ సుజాత
గాంధీనగర్, బెంగళూరు-9లోను
సంప్రదించవచ్చును

పురుషులు మాత్రమే మా ప్రత్యేక బల వర్ధక టానిక్‌ను ఉపయోగించుటకు సదవకాశం.

అమజొటోన్
(పి.బి.సి.డి.ఇ విటమిన్లు కలిగి వున్నది)
టన్ టన్ ఆయిల్
50 రోజులకు 100 డోసులు వాడవలెను.
సెట్ ఖరీదు రు: 147/-
వి.పి.పి.కి ఖరీదు రు: 156/-

చక్కెరజబ్బు వున్నవారు ఈ ఔషధాన్ని వాడకూడదు.

ఔషధాలన్నీ మా క్యాంపు కార్యాలయాలలోను, ప్రధాన కార్యాలయంలోను లభిస్తాయి.

ఆర్. ఎమ్. కె. వెల్లస్వామి సిద్ధ వైద్యశాల
పోస్టు బాక్స్ నెం: 16
పళని- తమిళనాడు

థైమెట్ 10-జి



ఆమూలాగ్రంగా రక్షణ సమకూరుస్తుంది.

ఎందుకంటే, తెగుళ్ళు, క్రిమికీటకాదులు మీ పంటను పాడుచేసి ఊహించని నష్టం కలిగించే ముందే, మీ పంట రక్షణకు కావలసిన ముఖ్యావసరాలను థైమెట్ 10-జి సాధ్యం చేయగలదు గనుక.

థైమెట్ 10-జి క్రమమైన స్పర్శతో తుత్తరపరచగల అసాధారణ సంయోగ చర్యతో ఎంతో కాలం అవిచ్ఛిన్నంగా నిలవగలిగే శక్తివంతమైన త్రివిధ రక్షణ సమకూరుస్తుంది. అందువల్ల థైమెట్ 10-జి ఒక్కసారి చల్లితే చాలు, సామాన్య క్రిమిసంహారిణులు ఎన్నోసార్లు చల్లిన ఫలితాన్ని అందచేస్తుంది.

దాని క్రమమైన చర్యవలన, థైమెట్ 10-జి గాలిపాటు వలన మార్పుచెందదు మరియు పరిపూర్ణంగా పెరిగిన మొక్కలకు ఏమాత్రం హానికలిగించదు. సుమారు 60 దేశాలలో ఫలితాలను పొందిన థైమెట్ 10-జి ప్రతి వ్యవసాయదారుడు ఎదుర్కొనే తెగుళ్ళ సమస్యలకు మితవ్యయంతో లభ్యమయే పరిష్కారం.

సయానమిడ్ ప్రపంచమంతటా వ్యవసాయ వ్యవస్థకు సాయపడుతోంది.

వ్యవసాయ విభాగం:
సయానమిడ్ ఇండియా లిమిటెడ్,
పి.బి. బాక్స్ నెం. 9109, బొంబాయి-25.



SISTA'S-CIL-383 TEL

ప్రపంచమంతా వ్యవసాయరంగానికి సేవచేస్తుంది

ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు:

ఇన్‌ఫర్ ఏజన్సీస్
3-5-822, హైదర్‌గూడ, హైదరాబాద్-1

రామ్‌మోహన్ ఎంటర్‌ప్రైజస్
బాక్స్ నెం: 384, ఏలూరురోడ్, విజయవాడ

మధ్యప్రదేశ్ ప్రభుత్వం
ఎం. పి. సేట్ లాటరీస్ డైరెక్టరేట్

ఫలితాలు

బాలాఘాట్‌లో 10-12-72 తేదీన జరిపిన ఎమ్. పి. స్టేట్ లాటరీస్ 41వ డ్రా ఫలితాలు దిగువ తెల్పబడినవి:-

మొదటి బహుమతి:- ఒకటి రు. 1,00,000 లేదా భూపాల్ ఎరినా కాలనీలో 60×40 వైశాల్యంగల ప్లాట్‌లో నిర్మించిన 3 గదుల ఇల్లు మరియు ఒక ఎంబాసిడర్ కారు.

(అన్ని సీరీస్‌కు మామూలే)
ఎస్-0206635

కన్సోలేషన్ బహుమతులు - ఐదు - ఒక్కొక్కటి రు. 500/-
ఎస్- 0206634 ఎస్- 0206636 ఎం- 0206625 పి- 0206635 ఎల్- 0206635

రెండవ బహుమతి:- ఒకటి- రు. 30,000/- లేదా ఒక ట్రాక్టర్ (అన్ని సీరీస్‌కు మామూలే)
ఎం- 0272827

కన్సోలేషన్ బహుమతులు- ఐదు- ఒక్కొక్కటి రు. 500/-
ఎం- 0272826 ఎం-0272825 పి- 0272827 ఎస్-0272827 ఎల్- 0272827

మూడవ బహుమతి:- నాలుగు- ఒక్కొక్కటి రు. 6,000/- లేదా ఒక జావా మోటార్‌సైకిల్ (ప్రతిసీరీస్‌లో ఒకటి)
ఎం- 0190529 పి- 0115805 ఎస్- 0283953 ఎల్- 0291979

నాలుగవ బహుమతి:- ఎనిమిది- ఒక్కొక్కటి రు. 1,000/- (ప్రతిసీరీస్‌లో రెండు)
ఎం- 0142143 పి-0264077 ఎస్- 0291077 ఎల్- 0272973
ఎం- 0115432 పి-0255149 ఎస్- 0270831 ఎల్- 0137234

ఐదవ బహుమతి:- పదహారు- ఒక్కొక్కటి రు. 500/- (ప్రతిసీరీస్‌లో నాలుగు)
ఎం- 0266207 పి- 0244081 ఎస్- 0270976 ఎల్- 0136823
ఎం- 0285470 పి- 0128015 ఎస్- 0272150 ఎల్- 0245386
ఎం- 0267120 పి- 0297232 ఎస్- 0268125 ఎల్- 0165165
ఎం- 0181914 పి- 0166843 ఎస్- 0199031 ఎల్- 0207522

ఆరవ బహుమతి:- ఎనభై - ఒక్కొక్కటి రు. 250/- (ప్రతిసీరీస్‌లో ఇరువది)
(ఎం. పి. ఎస్. ఎల్. సీరీస్‌లో దిగువ తెల్పిన నాలు అంకెలు చివరగల టిక్కెట్లు)
ఎం- 1739 పి- 0065 ఎస్- 1949 ఎల్- 8388

ఏడవ బహుమతి:- ఎనభై - ఒక్కొక్కటి రు. 100/- (ప్రతిసీరీస్‌లో ఇరువది)
(ఎం. పి. ఎస్. ఎల్. సీరీస్‌లో దిగువతెల్పిన నాలుఅంకెలు చివరగల టిక్కెట్లు)
ఎం- 1022 పి- 9621 ఎస్- 4340 ఎల్- 0506

ఎనిమిదవ బహుమతి:- పదహారువందలు- ఒక్కొక్కటి రు. 50/- (ప్రతిసీరీస్‌లో నాలుగువందలు)
(ఎం. పి. ఎస్. ఎల్. సీరీస్‌లో దిగువతెల్పిన 3 అంకెలు చివరగల టిక్కెట్లు)
ఎం- 059 పి- 432 ఎస్- 168 ఎల్- 333
ఎం- 861 పి- 595 ఎస్- 533 ఎల్- 570

మధ్యప్రదేశ్ గెజిట్‌లో ప్రచురించిన ఫలితాలు డ్రా ఫలితాల అధికార ప్రకటన అయివున్నది.

ఎమ్. పి. స్టేట్ లాటరీ 41వ డ్రాలో అధికసంఖ్యలో టికెట్లు ఖరీదు చేసినట్టి ఏజంట్ల జాబితా:-

(1) ఇఖ్‌బాల్‌చంద్ ఖురానా, 3, ఖురేష్ మార్కెట్ సౌత్ బజార్ ఢిల్లీ-6. (ఫోన్: నెం: 511414) అండ్ నెం: 47. మోహన్‌సింగ్ ప్లేస్, కన్నాట్ సర్కస్-న్యూఢిల్లీ (ఫోన్ నెం: 312714) ఒక విక్కీ-మోపెడ్.
(2) మెసర్స్: ఎఫ్. పి. రాఖిల్ ఎంటర్ ప్రైజెస్, జవహర్‌గంజ్, జబల్‌పూర్-ఎమ్. పి. రు: 250/-

మా ఇతర ప్రముఖ ఏజంట్లు:

(1) శ్రీ ఎస్. పి. సంతాలియా, పి 11, ముఖర్జీ కనోరియా పీఠి, గుప్త హౌస్, హౌరా-1. (2) జైన్ లాటరీ సెంటర్, టి. టి. నగర్, భూపాల్. (3) కాంచన్ లాటరీ సెంటర్, ఓల్డ్‌స్టాండ్, భూపాల్. (4) మెసర్స్: లాటరీసెంటర్, మాలవియాచౌక్, జబల్‌పూర్. (5) శ్రీ కపల్‌కిషోర్ ఆర్య, సాదక్ మెహల్లా, ఝాన్సీ, బేతుల్ ఎమ్.పి. (6) శ్రీ ఆర్. డి. శర్మ, రాయ్‌గర్. (7) శ్రీ పప్పు అగర్వాల్, రాయ్‌గర్. (8) శ్రీ కె. ఎస్. గుప్త, దల్లి గంజ్‌రోడ్, అంబికాపూర్. (9) శ్రీ సీతారామ్ మిశ్రా, జబల్‌ఖాన్‌కి గోత్, లష్కర్. (10) శ్రీ కిషన్‌లాల్ కేరాస్: భారతీయ పుస్తకాలయ, బజారియా ఖండి. (11) శ్రీ పోకర్‌దాస్ సింధీ, కేరాఫ్: గురుగుబరామ్‌దాస్ ఆండ్ మిల్స్, రాజ్‌గర్‌పాటన్, దాతియా. (12) శ్రీ ఎస్. జి. షా, ఛానివాలా 4, బ్రిత్రిపుర, ఇందోర్. (13) మెసర్స్: స్టేట్ లాటరీ సెంటర్ ఇందోర్. (14) శ్రీ రమేష్‌చంద్ లద్దా, రూప్‌కిశా లాటరీ సెంటర్, నాగ్‌దా ఎమ్.పి. (15) శ్రీ రామ్‌దాస్ తండ్రి: గులాబ్‌దాస్ శ్రీ మాలివాస్, రత్‌లామ్. (16) శ్రీ తారాచంద్ సావలే, ఉత్తమ్ లాటరీ భండార్, బాలాఘాట్. (17) శ్రీ సుమన్‌కుమార్ జన్న, జబల్‌పూర్. (18) శ్రీ ఘన్‌శ్యామ్‌దాస్ దూబె, కరేలి, జబల్‌పూర్ ఎమ్.పి. (19) శ్రీమతి పుష్పలత జైన్, ఛోటిజబ్రారియా, మోరేనా, ఎమ్.పి.

కొత్త సంవత్సరంలో మధ్యప్రదేశ్ స్టేట్ లాటరీ ఆఫర్లు:

మొదటి బహుమతి: రు. 1,00,000 లేదా భూపాల్‌లో 3 గదుల ఇల్లు నిర్మించి యిచ్చుట మరియు ఒక ఎంబాసిడర్ కార్/ రెండవ బహుమతి: రు. 80,000 లేదా ఒక ట్రాక్టర్. మూడవ బహుమతి: రు. 6,000 లేదా ఒక జావా మోటార్‌సైకిల్ ఒక్కొక్కటి.

కన్సోలేషన్ బహుమతులతోసహా అనేక వేల రూపాయల ఇతర బహుమతులు

నలుబదిరెండవ 'డ్రా' గ్వాలియర్‌లో 13-1-73 తేదీన జరుపబడును

దిగ్విజయమైన 22వ సంయుక్త వారం

రోజూ 3 ఆటలు: 2-30, 6-30, 9-30



సాగర్ ఆర్డిస్, హైదరాబాద్ | సత్య అల్వాల్ | జి.ఆర్.టాకీస్ హనుమకొండ | కృష్ణ నల్గొండ

విజయవంతమైన 19వ సంయుక్త వారం

త్రివేణి ప్రొడక్షన్స్

బడి పంతులు

నిర్మాత: పి.పేర్రాజు దర్శకత్వం: పి.చంద్రశేఖరరెడ్డి బి.ఎ.

ఆంధ్రపూర్ణా పిక్చర్స్-సుడిడ్ పదభారతి ఫిలిమ్స్ వైజాం-మీనాక్షి ఫిలిమ్స్

IVRANG

స్కైలైన్ ఎయిర్‌కూలు, బషీర్‌బాగ్ | కమల్ హైదరాబాద్ | రాజేశ్వర్ సికిందరాబాద్

రోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30 గం.

మరియు

పరోజ్ శరంగల్ | పిక్చర్‌ప్యాలెస్ నిజామాబాద్ | వెంకటలక్ష్మి ఖమ్మం | భారత్ కరీంనగర్

16-12-72 నుండి భాన్సువాడ్-(నిల్గొండ)

అడ్వాన్స్ బుకింగ్

మరుడ్: 12-00, నుండి 2-00 గంటల వరకు

శామ్, సుధ, అజంతా: ఆట వేళల్లో

రేపు మధ్యాహ్నం 12-30 గంటలకు విడుదల

నూర్జహాన్ ఫిల్మ్స్

పర్చాయియాం

(పూజికలర్)

సంగీతం ఆర్ డి బర్మన్

వినోద్‌ఖన్నా, బిందు ఇందీవరి, ఇఫ్తేకార్, మోహన్‌చోటి. మీనా టి రేష్మా, అతిథినటులు. రంజిత్, సుజిత్‌కుమార్

శనివారం 17 ఆదివారం వరకు రోజు 4ఆటలు 12-30 3-30, 6-30, 9-30

మరుడ్ శామ్ సుధ అజంతా

నేటి ఉదయం 9-30 గంటలకు

జ ష్మరుద్ లో

సింధి దర్బార్ మహల్ సహాయార్థం

ప్రీమియర్ షో గలదు.

పిల్మ్‌లోక్ రిలీజ్

20 లక్షల కిలోవాట్ల విద్యుత్ కేంద్రం

రాష్ట్రంలో స్థాపించే అవకాశం కలదని

లోక్‌సభలో ఉపమంత్రి బి.ఎన్. కురీల్ చెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబర్ 13 (యు.ఎన్.ఐ)

ఉత్పాదకశక్తిని ఇరవైలక్షల కిలోవాట్ల స్థాయికి ముందు పెంచకలిగినవిధంగా, తగిన సౌకర్యాలుకల ప్రదేశంలో విద్యుదుత్పాదన కేంద్రం స్థాపనకు అవకాశాల గురించి నివేదికను తయారుచేయవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కేంద్రం కోరినదని నన్న లోక్‌సభలో శ్రీ పి. నరసింహారెడ్డి ప్రశ్నకు సమాధానంగా ఇరిగేషన్, విద్యుచ్ఛక్తిశాఖ ఉపమంత్రి శ్రీ బి.ఎన్. కురీల్ తెలియచేశారు.

కొత్తగా నిర్మించదలచిన కేంద్రం ఉత్పత్తిచేసే విద్యుచ్ఛక్తిని ఒకటికన్న ఎక్కువ రాష్ట్రాలకు సరఫరా చేయవలసి ఉంటుంది కాబట్టి, ఆపథకాన్ని కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో చేపట్టాలని సంకల్పిస్తున్నట్టు శ్రీ కురీల్ చెప్పారు.

అట్టి విద్యుదుత్పాదన కేంద్రాలను నెలకొల్పడానికి వివిధ ప్రాంతాలలో అనుకూలమైన ప్రదేశాలను ఎంపికచేయడం కోసం ప్రత్యేకంగా ఒక కమిటీని నియమించాలని కూడా తంపెట్టినట్టు ఆయన చెప్పారు.

15న సికిందరాబాద్‌లో తెలంగాణా సదస్సు

హైదరాబాద్, డిసెంబర్ 13

15వ తేదీన సాయంత్రం ఆరుగంటలకు అంజలీ టాకీస్ సమీపంలో సికిందరాబాద్ ప్రజా సమితి ఆధ్వర్యాన సికింద్రాబాద్ ప్రజల సదస్సు ప్రత్యేక తెలంగాణా సాధనకై జరుగుతుంది. సికిందరాబాద్ ప్రజా సమితి అధ్యక్షులు కర్రె నరసింహ అధ్యక్షతవహించే ఈ సదస్సులో ప్రజాసమితి అధ్యక్షులు బి. సత్యనారాయణరెడ్డి, శ్రీమతి జి. ఈశ్వరీబాయి, బద్రివిశాల్‌పిట్టి, సి.సి. జైన్, శంకరరావు బిలోరికర్, రతన్‌సే, ఎం. శంకరయ్య, జి. ఎం. అంజయ్య సురేశ్‌బాబు తదితరులు ప్రసంగించుతారు.

స్వరప్రాజెక్టు క్రింద పంటల గురించి సూచన

నిర్మల్, డిసెంబర్ 13

స్వర్ణప్రాజెక్టు క్రింద వేసే పంటల గురించి ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీ కె.వి యస్ గౌడ్, సూపరింటెండెంట్ ఇంజనీర్‌తో చర్చలు జరిపారు. ఆప్రాంతంలోని అభ్యుదయ కర్షకులను సమావేశపరచి కలెక్టర్ పెట్టుసాగునకై సూచనలు చేశారు. రైతులు ఆ పద్ధతి ని అవలంభించడానికి అంగీకరించారు.

ధర్మపురి సంస్కృత కళాశాల భవనానికి 15న శంకుస్థాపన

కరీంనగరం, డిసెంబర్ 13

ధర్మపురిలో శ్రీ లక్ష్మీనరసింహ సంస్కృతాంధ్ర కళాశాల భవనానికి జగిత్యాల ఆర్.డి.వో శ్రీ డి. శ్రీనివాసరావు ఈనెల 15న శంకుస్థాపన చేస్తారు. పోచంపాడు ప్రాజెక్టు ఆయకట్టు రోడ్ల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీఎన్.జగన్నాథాచారి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తారు.

కరెన్సీనోట్ల అచ్చు యంత్రాల కోసుగోలుపై చవాన్ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 13 (పి.టి.ఐ)

స్విట్జర్లాండ్‌కు చెందిన ఒకే సంస్థ భారత, పాకిస్తాన్, చైనా, దేశాలకు కరెన్సీ అచ్చువేసే యంత్రాలను సరఫరా చేయడం వల్ల భద్రతకు ప్రమాదం ఏమీ లేదని ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు పార్లమెంటు ఆర్థిక వ్యవహారాల సంప్రతింపుల సంఘానికి హామీ ఇచ్చారు.

మధ్యప్రదేశ్‌లోని కొత్త కరెన్సీ ముద్రణాలయానికి అవసరమైన యంత్రాల సరఫరాలో భారత దేశంలోని తమ ఏజెంటుకు ఈ సంస్థ ఎంత కమిషన్ ఇచ్చింది అని శ్రీ కె.ఎస్ చావ్డా ప్రశ్నించారు.

భద్రతతో సహా అన్ని విషయాలు పరిశీలించిన ఒక నిపుణుల బృందం సిఫార్సు చేసిన మీదటనే ఈ యంత్రాలను కొనడం జరిగినట్టు శ్రీ చవాన్ తెలిపారు. స్విట్జర్లాండు కంపెనీ భారత ఏజెంటుకు 2 శాతం కమిషన్ ఇచ్చినట్టు ఆయన చెప్పారు.

మనదేశ కరెన్సీ నోట్లను చలామణీ చేయాలని మరే దేశమైనా అనుకుంటే, మనదేశానికి వేరే యంత్రాలున్నంత మాత్రాన ఆ దేశయత్నాలు అగిపోవని శ్రీ చవాన్ తెలిపారు.

నగరంలో నేడు

భారతీయ విద్యాభవనం ఆధ్వర్యంలో వారి హైదరాబాద్ కేంద్రంలో సాయంత్రం 6గంటలకు "భారతీయ సంస్కృతి-ప్రపంచం" అనే అంశంపై శ్రీ స్వామిరంగనాథానంద మహరాజ్ ఉపన్యాస కార్యక్రమం ఏర్పాటైంది. హైకోర్టు ప్రధానన్యాయమూర్తి శ్రీ గోపాలరావు ఎక్బోటే అధ్యక్షత వహిస్తారు.

* * *

ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థి రచయితల సంఘం సమావేశం ఉదయం 10 గంటలకు న్యూ సైన్స్ కళాశాలలో జరుగుతుంది. ఈ సమావేశంలో 1972-73 సంవత్సరానికి క్రొత్త కార్యవర్గం ఎన్నిక జరుగుతుంది.

బాలాజీ-ముషీరాబాద్

నేడే చూడండి

ఉదయం 11-00 గం.

"కన్నుల పండుగ"

తా:- శోభన్‌బాబు, కె.ఆర్. విజయ, గుమ్మడి

శాంతి

ఎయిర్‌కూల్డు, హైదరాబాద్

నేడు ఉ॥ 11-30 గంటలకు

"చిరంజీవులు"

(తెలుగు)

తా:- ఎన్.టి. రామారావు, జమున, గుమ్మడి

4వ సంయుక్త వారం

పద్మ మహాజన పిక్చర్స్

బాలభారతము

నిహారిక కాంతారావు, కె.కామేశ్వరరావు యస్.రాజేశ్వరరావు

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

దీపక్ అలంకార్ లక్ష్మి సుందర్

హైదరాబాదు సికింద్రాబాదు పరంగల్ ఖమ్మం

అడ్వాన్స్‌బుకింగ్: దీపక్, అలంకార్ ఆటల వేళల్లో

విజయవంతమైన 9వ సంయుక్త వారం

రోజూ 3 ఆటలు: 2-30, 6-15, 9-30

నేడే ఆఖరు రోజు

సంగం ఎయిర్‌కండిషన్డు, హైదరాబాద్ | విజయలక్ష్మి అమీర్‌పేట

అశోక్-మహబూబ్‌నగర్ రేపటి నుండి: జి.ఆర్.టాకీస్-హనుమకొండ

విజయవంతమైన 22వ సంయుక్త వారం

రోజూ 3 ఆటలు: 2-30, 6-15, 9-30

"శాంతి"లో నేడే ఆఖరు రోజు

విచిత్రబంధం

శాంతి ఎయిర్‌కండిషన్డు, హైదరాబాద్ | సెలెక్ట్ బోల్వారం | అమర్ చిలకలగూడ

విజయ-పాడుపకొండ వెంకటేశ్వర నల్గొండ బాలాజీ సికింద్రాబాద్

రేపటి నుండి కమల్-హైదరాబాద్‌లో కలదు.

రేపే ఉదయం ఆటలో బ్రహ్మాండమైన విడుదల

యం.యస్.రెడ్డి సమర్పించు సుందరంమూవీస్

ఊరికి ఉపకారి

నిర్మాత: మోహన్ రెడ్డి దర్శకత్వం: కె.యస్.ఆర్.దాస్

ఆంధ్ర: విజయాపిక్చర్స్ ఫిడిజ్ జయిల్మ్స్ పిక్చర్స్ జైపూర్ నేషనల్ ఆర్టుపిక్చర్స్

తా॥ చలం, ఆరతి, అంజలి, గుమ్మడి, కృష్ణంరాజు, అల్లురామలింగయ్య, సూర్యకాంతం, పద్మనాభం వగైరా

శాంతి-హైదరాబాద్ రీగల్-సికింద్రాబాద్ అప్సర-లాల్‌దర్వాజ ప్యారడైజ్-సికింద్రాబాద్

ఆదివారం వరకు 4 ఆటలు: 11-00, 2-30, 6-00, 9-30

మరియు రామా-పరంగల్ ప్రభాత్-నిజామాబాద్ శ్రీనివాస్-ఖమ్మం

అడ్వాన్స్ బుకింగ్: శాంతి: ఉ॥ 11-00 గం. నుండి 1-00 గం. వరకు మరియు సా॥ 4-00 నుండి 6-00 గం. వరకు

గమనిక: నేటి రాత్రి 9-30 గం. ఆకాశవాణి వివిధభారతి విజయవాడ (బి) హైదరాబాద్ (బి) కేంద్రములలో ఈ చిత్రం ప్రత్యేక రేడియో కార్యక్రమం మీ అభిమాన నటుడు శ్రీచలంగారి తాళాలతో వినండి

ఆకాశవాణి

శుక్రవారం 15-12-1972

హైదరాబాద్-ఎ

405.4 M (740 kHz)

ప్రసారము 1

ఉ॥ 6-00 వందేమాతరం 6-02 ఆంగ్లములో వార్తలు 6-04 మంగళధ్వని కార్యక్రమ వివరణ 6-10 భక్తిరంజని 6-40 సూక్తి ముక్తావళి 6-45 వాద్యగోష్ఠి 6-55 పాడి-పంట 7-02 ఆంగ్లములో వార్తలు 7-04 కార్యక్రమ వివరణ 7-05 తెలుగులో వార్తలు 7-15 గాంధీ మార్గము 7-25 సంకీర్తనం 7-45 గానసుధ 8-00 హిందీలో వార్తలు 8-10 ఆంగ్లములో వార్తలు 8-20 పద్యతోరణం 8-25 అమ్మల సత్కృతి: వయొలిన్ 9-00 ప్రసార సమాప్తి

ప్రసారము 2

మ॥ 11-45 ఉచ్చతర ప్రాథమికపాఠశాలలకు (విజయవాడనుండి రిలే) 12-05 గానసుధ 12-20 హిందీ పాఠం 12-30 తెలుగులో వార్తలు 12-40 కార్మికుల కార్యక్రమము 1-10 చిత్రసీమ 1-30 తరుణీ మండలి 1-59 వాతావరణ సూచన 2-00 ఆంగ్లములో వార్తలు 2-10 ఉన్నత పాఠశాలలకు ఆంగ్లములో పాఠాలు 2-30 ప్రసార సమాప్తి

ప్రసారము 3

సా॥ 5-30 చల్లపల్లి కృష్ణమూర్తి 5-55 సుఖసంసారం 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ఉర్దూలో వార్తలు 6-25 ప్రసార విశేషాలు 6-30 మందారమాల 6-55 సేద్య సమాచారం 7-00 అనగ అనగ: కథానిక 7-05 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7-45 గీతమాలిక కుటుంబ నియంత్రణపై గేయాలు 8-00 నడుస్తున్న చరిత్ర 8-10 విరామసంగీతం 8-15 అమ్మలసత్కృతి: వయొలిన్ 8-45 హిందీలో వార్తలు 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 నాకాయన దినోత్సవం ప్రత్యేక కార్యక్రమము 9-30 నంజీవ్ కళాబృందం (విజయవాడనుండి రిలే) 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

217.4 M (1380 kHz)

ప్రసారము 1

ఉ॥ 6-30 వందేమాతరం 6-40 ఈశ్వర అల్లా తేరేనాం 7-00 హిందీలో వార్తలు 7-02 కార్యక్రమావళి 7-05 కర్ణాటక సంగీతం 7-20 నవ్వులు పువ్వులు 7-30 పిల్లిగానే 7-50 రేడియో కళాశాల 8-10 కర్ణాటక సంగీతం 8-25 చిత్రసీమ 8-50 ఉర్దూలో వార్తలు 9-00 ఆశాలతా కరల్‌గికర్ 9-30 ప్రసార సమాప్తి

ప్రసారము 2

మ॥ 1-45 వాద్య సంగీత్ 1-50 ఉర్దూలో వార్తలు 2-00 వాద్యసంగీత్ 2-10 హిందీలో వార్తలు 2-20 పిల్లిగానే 2-30 బహినోన్ కేలియే 3-00 హిందీలో వార్తలు 3-02 ప్రసార సమాప్తి.

ప్రసారము 3

సా॥ 5-30 సుగంధసంగీత్ 5-45 పిల్లిగానే 6-05 హిందీలో వార్తలు 6-10 పాశ్చాత్య సంగీతం 6-40 చైతన్య స్రవంతి 7-00 హిందీలో వార్తలు 7-02 కార్యక్రమావళి 7-05 లలిత సంగీతం 7-20 కథాగీతిక 8-00 హిందీలో వార్తలు 8-02 కార్యక్రమ విశేషాలు 8-05 మరాఠీ కార్యక్రమము 8-35 పార్లమెంటులో నేడు 8-45 హిందీలో వార్తలు 9-00 నైరంగ్ 9-15 ఉర్దూలో వార్తలు 9-30 వాద్య సంగీత్ 9-45 నైరంగ్ (ఉర్దూలో కార్యక్రమం) 10-30 ప్రసార సమాప్తి.

Printed by K. R. Pattabhiram B.A for the Proprietor of the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad, Managing Editor & Publisher: K. R. Nandagopal I.M.B.E., Editor Guru Sastry.